దళిత బంధు గ్రౌండింగ్ చేయాలి

- దళిత బంధు లబ్ధిదారులు నేడు ర్యాలీకి రావాలని పిలుపు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

దళిత బంధుకు ఎంపికైన లబ్ధిదారులకు వెంటనే గ్రౌండ్ చేయాలని కోరుతూ దళిత బంధు సాధన కమిటీ ఆధ్వర్యంలో నేడు ఉదయం 11 గంటలకు బాస్కర్ టాకీస్ చౌరస్తా వద్దగల అంబేద్కర్ విగ్రహం నుండి గడియారం చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు దళిత బంధు సాధన కమిటీ నాయకులు పాలడుగు నాగార్జున బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దళిత బంధు లబ్ధిదారులు ప్రతి ఒక్కరు ఉదయం 11 గంటలకు అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకోవాలని కోరారు.

బీర్ల అనితకు సన్మానం

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనితను బుధవారం ఆలేరు మండలం లోని శరాజీపేట గ్రామ మాజీ సర్పంచ్ బెంజరపు రజని శాలువతో ఘనంగా సన్మానించారు. ఐలయ్య గెలుపు కోరుతూ అనిత వారి కూతుర్లు నిర్వహించిన ప్రచారం, చేయడం పట్ల అభినందించారు .





సొంతింటి కల తీరేనా..?



కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో తమ హయాంలో పేదలకు ఇండ్ల వసతి కల్పనకు అమలు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పునరుద్ధరించేందుకు నిర్ణయించింది. అయితే ఈ పథకాన్ని అమలు చేసేందుకు గతంలో కాంగ్రెస్ హయాంలో ఉన్న హౌసింగ్ శాఖను గత బీఆరెస్ ప్రభుత్వం రద్దుచేసి, ఆర్అండ్బీ శాఖలో విలీనం చేసింది. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు కోసం హౌసింగ్ శాఖను కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి పునరుద్ధరించాలని భావిస్తున్నదని సమాచారం.

- తెరపైకి మళ్లీ ఇందిరమ్మ ఇండ్లు
- గృహ నిర్మాణ శాఖ పునరుద్ధరణ లేదా ప్రత్యేకంగా నోడల్ వ్యవస్థ..!
- సమాలోచనల్లో సర్కారు పెద్దలు
- రేషన్‌కార్డుల జారీకీ రంగం సిద్ధం
- అనర్హుల కార్డులు తొలగింపు
- కార్డుల్లో కొత్త పేర్ల నమోదు

నవతెలంగాణ- నల్లగొండటౌన్

ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ఐదు లక్షల ఆర్థిక సాయంతో అమలు చేయనున్న ఇందిరమ్మఇండ్ల పథకాన్ని పర్యవేక్షణ చేసేందుకు హౌసింగ్ శాఖను పునరుద్ధరించడం లేదా ప్రత్యామ్నాయ నోడల్ వ్యవస్థను ఏర్పాటు చేయడం దిశగా ఆలోచన చేస్తున్నట్టు తెలుస్తున్నది. హౌసింగ్ శాఖ పునరుద్ధరణతోనే ఇందిరమైన స్కీం అమలుకు మెరుగైన అవకాశాలు ఉంటాయనే అభిప్రాయాలు ఉన్నాయి.

గతంలో గృహ నిర్మాణ శాఖలో 500 మంది వరకు ఉన్న సిబ్బందిని ఆ శాఖను రద్దు చేసి ఇతర ప్రభుత్వ శాఖలకు బదిలీ చేశారు. హౌసింగ్‌ను ఆర్అండ్బీలో కలిపారు. ఉన్న సిబ్బందిలో కొంతమంది పదవీ విరమణ చేశారు. మండలాల్లో కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ పద్ధతుల్లో నియమించిన సిబ్బందిని ఇంటికి పంపించారు. ఇప్పుడు హౌసింగ్ శాఖను ప్రభుత్వం మళ్లీ పునరుద్ధరించిన పక్షంలో అందుబాటులో ఉన్న పాత సిబ్బందితోపాటు కొత్తగా మరికొందరిని నియమించాల్సిన అవసరం కనిపిస్తుంది. రిటైర్డ్ ఉద్యోగుల కంటే నూతన నియామకాల ద్వారా హౌసింగ్ శాఖకు కావాల్సిన సిబ్బందిని తీసుకొని ఇండ్ల స్కీమ్‌ను సమర్థవంతంగా ముందుకు నడిపించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

దశాబ్దం కాలంగా ఇండ్లకోసం పేదల ఎదురుచూపులు

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి రాష్ట్రంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్ల అనంతరం కొత్తగా గ్రామాల్లో పట్టణాల్లో ఇండ్ల మంజూరు జరగలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన డబుల్ బెడ్ రూమ్ స్కీం ఆచరణలో విఫలమవడంతో మళ్లీ ఇందిరమ్మ ఇండ్ల తరహా పథకమే మంచిదనే వాదన బలపడింది. సొంత జాగా ఉన్న లబ్ధిదారులకు 3 లక్షల ఆర్థిక సహాయాన్ని మూడు దఫాలుగా అమలు చేస్తామని గతంలో బీఆర్ఎస్ సర్కారు చెప్పింది.

తొలి విడతగా నియోజకవర్గానికి మూడు వేల చొప్పున 119 నియోజకవర్గాలలో 3లక్షల 57వేల ఇళ్లను మంజూరు చేసింది. లబ్ధిదారుల ఎంపికను చేపట్టింది. కొందరికి ప్రొసీడింగ్స్ కూడా జారీ చేసింది. ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోవడంతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు వీటి పరిస్థితి ఏంటన్నదానిపై కొత్త ప్రభుత్వం స్పష్టతనివ్వాల్సి ఉన్నది.

కాంగ్రెస్ కట్టినవే 18 లక్షల ఇండ్లు

గతంలో వైఎస్ ప్రభుత్వ హయాంలో అత్యధికంగా తెలంగాణలో 14 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి పూర్తి చేశారు. అనంతరం 2014 వరకు కొనసాగిన కాంగ్రెస్ ప్రభుత్వాలు మరో నాలుగు లక్షల ఇండ్లు నిర్మించాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొమ్మిదిన్నర ఏళ్లలో డబుల్ బెడ్ రూమ్ స్కీం ద్వారా లక్షన్నర ఇండ్లను కూడా పూర్తి చేయలేకపోయింది.

దశాబ్దం తర్వాత రేషన్ కార్డులు

ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలో ఇచ్చిన రేషన్ కార్డులు మినహా మళ్లీ కొత్తగా రాష్ట్రంలో రేషన్ కార్డులు మంజూరు చేయలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నరేండ్లలో రేషన్ కార్డులను కొత్తగా మంజూరు చేయలేదు. దీంతో లక్షలాదిమంది కొత్తగా రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారు. దీంతోపాటు కొందరు తమ పాత కార్డులో కొత్త కుటుంబ సభ్యుల పేర్లను చేర్చడానికి దరఖాస్తు చేసుకున్నారు. ఉమ్మడి కుటుంబాల నుంచి వేరుపడిన వారు, కొత్తగా వివాహం చేసుకున్నవారు రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారు. నల్లగొండ ఉమ్మడి జిల్లాలో ఇరవై ఆరు వేల రేషన్ కార్డు దరఖాస్తులు పౌరసరఫరాల శాఖకు అందాయి.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 9,88,124 రేషన్ కార్డులు ఉన్నాయి. కేవలం నల్లగొండ జిల్లాలో 4,57,353 5 కార్డులు ఇప్పటికే ఉండగా, గతేడాది నుంచి 13,720 దరఖాస్తులు కొత్తగా వచ్చాయి. సూర్యాపేట జిల్లాలో 3,16,799 కార్డులు ఉంటే.. కొత్తగా 7,322 దరఖాస్తులు, యాదాద్రిభువనగిరి జిల్లాలో 2,13,972 కార్డులుండగా కొత్తగా 4,960 దరఖాస్తులు వచ్చాయి. ఈ లెక్కన చూస్తే కుటుంబాల సంఖ్య కంటే రేషన్ కార్డులు ఎక్కువగా ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకే గతేడాది నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ ప్రక్రియను నిలిపివేశామని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

వీరి కార్డులను కొనసాగించాలా లేదా అన్న విషయాన్ని సీఎం, క్యాబినెట్ దృష్టికి తీసుకెళ్లాలని పౌసరఫరాలశాఖ నిర్ణయించింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియను చేపట్టడంతో పేద వర్గాల్లో హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం త్వరలోనే అప్లికేషన్లు స్వీకరించాలని నిర్ణయించింది. పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నిర్వహించిన సమీక్షా సమావేశంలో సైతం కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించి కసరత్తు చేపట్టాలని అధికారులకు సూచించారు.

ఆరోగ్యశ్రీ సహా పలు సంక్షేమ పథకాలకు ఆహార భద్రతా కార్డు నిబంధన జత చేయడంతో ఆర్థికంగా బలంగా ఉన్న చాలా మంది ఆహార భద్రత కార్డులు కలిగి ఉన్నారు. వీరు రేషన్ తీసుకోవడం లేదని సమీక్షలో తేలింది. కొత్త రేషన్ కార్డును జారీ చేసే ముందు అనరులను రేషన్ తీసు కొని వారిని గుర్తించి కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసిన పక్షంలో ప్రభుత్వానికి అదనపు భారం కొంత తగ్గవచ్చు అని నిపుణులు భావిస్తున్నారు.

నష్టపోతున్న అర్హులు....

ఏడాదిన్నర కాలంగా కొత్తరేషన్ కార్డులు జారీ కాకపోవడంతో అర్హులు తీవ్రంగా నష్టపోతున్నారు. లాక్డౌన్ సమయంలో ఇటు రేషన్ కార్డులు లేక.. చేసేందుకు పని దొరక్క చాలా మంది ఆరిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రేషన్ సరుకులే కాకుండా ఇతర సేవలూ పొందలేకపోయారు. ప్రభుత్వం పథకాలే కాక, ఉన్నత చదువులు, ఆరోగ్య శ్రీ, బ్యాంకు సబ్సిడీ రుణాలన్నీ బీపీఎల్ కార్డుతో అనుసంధానం చేశారు. ఫలితంగా అర్హత ఉన్నా సబ్సిడీ రుణాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు తదితర పథకాలకు దరఖాస్తు చేసుకోలేకపోతున్నారు. కొందరు చనిపోయినా కార్డుల నుంచి వారి పేరును తొలగించడం లేదు. మరి కొందరు అనర్హులు కార్డులను కలిగి ఉన్నారు. కొత్తగా వివాహం చేసుకున్న వారు సైతం కార్డు కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. ఫలితంగా కుటుంబాల కంటే కార్డుల సంఖ్య ఎక్కువగా ఉంటున్నదని పలువురు అభిప్రాయపడుతున్నారు.



కేంద్ర ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయాలు తగవు

- 22న దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌ను సొంత పార్టీ కార్యాలయం లాగా వాడుకుంటూ బిల్లులు, చట్టాల పై చర్చ లేకుండా ఏకపక్షంగా నిరంకుశంగా ప్రతిపక్ష పార్టీల ఎంపీలను సస్పెండ్ చేయడం సరైన పద్ధతి కాదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్‌లో నిర్వహించిన పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు.పార్లమెంట్‌లో బీజేపీ ప్రభుత్వం వ్యవహరించిన తీరు బాగా లేదన్నారు.ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేసి బిల్లులను పాస్ చేసుకోవడం దురదృష్టకరమన్నారు. ఈ ఘటన ఎమర్జెన్సీని తలపించే విధంగా ఉందన్నారు. పార్లమెంట్ లోకి కొద్దిమంది అక్రమంగా ప్రవేశించి పొగ గొట్టాలు వేయడం అంటే దేశరక్షణ ఎలా ఉందో దీన్ని బట్టి అర్థమవుతుందన్నారు. పార్లమెంటుకే రక్షణ కరువైన పరిస్థితుల్లో దేశ ప్రజలకు రక్షణ ఎలా కల్పిస్తారో బీజేపీ నేతలు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశంలో మత విద్వేషాలను రెచ్చగొట్టి బీజేపీ ప్రభుత్వం కాలం గడుపుతుందని విమర్శించారు.దేశ ప్రజలు చైతన్యవంతులని, వచ్చే ఎన్నికల్లో బీజేపీ, దాని మిత్రపక్షాలను ఓడించడం ఖాయమన్నారు.బీజేపీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక,మతోన్మాద చర్యలకు వ్యతి రేకంగాదేశంలో ఉన్నప్రజాస్వామిక వాదులు, సెక్యులర్‌శక్తులను కలుపుకొని ఎన్నికల్లో పనిచేస్తామన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పార్లమెంట్ నుండి ప్రతిపక్ష పార్టీలను బహిష్కరించడాన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 22 న దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు అధ్యక్షతన నిర్వహిం చిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టియాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, నాగారపు పాండు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మీ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-మర్రిగూడ

ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మర్రిగూడ మండల కేంద్రంలోని ఎం.జీ.ఆర్ బిఈడీ కాలేజీలో ఆ సంఘం మండల అధ్యక్షురాలు పి. పరమేశ్వరి అధ్యక్షతన జరిగిన మండల మహాసభకు హాజరై మాట్లాడారు. సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి ఆగిపోయిన ప్రమోషన్లు, బదిలీలు, నూతన రిక్రూట్మెంట్ ప్రక్రియ తక్షణమే ప్రారంభించాలన్నారు. నిర్ణీత గడువులోగా కొత్త పిఆర్సి అమలు చేయాలని పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 ద్వారా వేతనాలు చెల్లించాలన్నారు.సమగ్ర శిక్షకస్తూరిబా, ఉద్యోగులందరికీ మినిమం స్కేల్ వర్తింపజేయాలని కోరారు.అన్ని పాఠశాలలో పరిశుద్ధ కార్మికులను నియమించాలని, ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్యను బలోపేతం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శులు గ్యార నరసింహ, కాశిరెడ్డి కృష్ణారెడ్డి, ఎన్ యాదగిరి, పగిళ్ల సైదులు, శ్రీనివాసరావు, పి. స్వప్న, కోశాధికారి యాదయ్య మంజుల, మాలతి, మీనా కుమారి, శ్రీను నారాయణ రెడ్డి సతీష్ రాజ్, మంజుశ్రీ, ప్రియదర్శిని, సుధారాణి, రత్నకుమారి, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

రవి కుటుంబానికి అండగా గౌడ సంఘం



నవతెలంగాణ-చండూరు

నిరుపేద కుటుంబానికి చెందిన చనగాని రవి(38) ఇటీవల అకాల మరణం చెందాడు. మృతుని కుటుంబానికి చండూరు గౌడ సంఘం అండగా ఉంటుందని ఆ సంఘం అధ్యక్షులు భీమనపల్లి శేఖర్ గౌడ్ తెలిపారు. బుధవారం ఆ సంఘం ఆధ్వర్యంలో రూ.25,000 ఆర్థిక సాయం కుటుంబానికి అందజేసి మాట్లాడారు. అంతకుముందు ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి మోగుదాల శేఖర్ గౌడ్, గౌడ కుటుంబ సభ్యులు ఉపాధ్యక్షుడు పందుల సత్యం గౌడ్, బెల్లంకొండ శేఖర్ గౌడ్, మొగుదాల పెద్ద దశరథ గౌడ్, కోశాధికారి సరికొండ రమేష్ గౌడ్, పందుల వెంకన్న గౌడ్, మొగుదాల చిన్న దశరథ గౌడ్, అనంతల అశోక్ గౌడ్, పాలకూర శీను గౌడ్, చనగాని శేఖర్ గౌడ్, అనంతుల సత్యనారాయణ, బొమ్మగోని కిరణ్ గౌడ్, బోడ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికుల హస్తకళ నైపుణ్యం ఎంతో గొప్పది





- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

నవతెలంగాణ- భూదాన్ పోచంపల్లి

చేనేత కార్మికుల హస్తకళ నైపుణ్యం ఎంతో గొప్పదని, చేనేత కళను వారసత్వంగా మరొకరికి అందించడం అభినందనీయమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. శీతాకాల విడిదిలో భాగంగా బుధవారం భూదాన్‌పోచంపల్లిలోని రంజాన్ సిల్క్ ఇండస్ట్రీ ప్రొడక్షన్ కంట్రోల్ యూనిట్స్ సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో రాష్ట్రపతి ప్రసంగిస్తూ చేనేత రంగం గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ప్రోత్సాహకారంగా ఉందని, 35 లక్షల మంది ప్రతిరోజూ తమ జీవనోపాధిని పొందుతున్నారని అన్నారు. తెలంగాణలో నేసిన వస్త్రాలు ప్రపంచంలోనే ప్రఖ్యాతి గాంచాయన్నారు. పోచంపల్లి, వరంగల్, గద్వాల, నారాయణపేట, సిద్దిపేట వస్త్రాలకు ఒక ప్రత్యేకత ఉన్నుందన్నారు. ప్రపంచ పర్యాటక రంగంలో 2021లో పోచంపల్లి ప్రాంతాన్ని పర్యాటక గ్రామంగా ప్రకటించడం పట్ల మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతున్నాన్నారు. చేనేత రంగంలోని సమస్యలను గుర్తించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఇచ్చే అని సౌకర్యాలు వాడుకొని ఇంకా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. పోచంపల్లి చేనేత కార్మికులు ఇచ్చిన సలహాలను పరిగణనలోకి తీసుకుంటానన్నారు. పోచంపల్లి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర పంచాయతీ గ్రామీణ అభివృద్ధి శాఖల మంత్రి అనసూయ (సీతక్క), ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ,భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి , జెడ్పీచైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి ,కసిరెడ్డి నారాయణరెడ్డి, కేంద్ర జౌళి శాఖ కార్యదర్శి సెక్రెటరీ రచన, రాష్ట్ర చేనేత శాఖ కార్యదర్శి అలుగు వర్షిణి, జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండగే, మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ,తడక రమేష్, ఎంపీడీవో బాలశంకర్ ,రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ,వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రపతి పర్యటన వివరాలు


రాష్ట్రపతి ద్రౌపది ముర్మ హైదరాబాదు 10 గంటల పది నిమిషాలు కు..బయల్దేరి భూదాన్ పోచంపల్లి పోలీస్ స్టేషన్ పక్కన ఏర్పాటు చేసిన హెలికాప్టర్ 10 గంటల 30 నిమిషాలకు చేరుకున్నారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి ,అధికారులు రాష్ట్రపతికి ఘన స్వాగతం పలికారు. అనంతరం కాన్వాయ్‌లో బాలాజీ ఫంక్షన్ హాల్ కు చేరుకున్నారు. బాలాజీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన భూదాన ఉద్యమ కర్త వినోబాభావే, భూదానం చేసిన వెదిరే రామచంద్రారెడ్డి విగ్రహాలను సందర్శించారు. అనంతరం చేనేత ఇక్కత్ .మరమగ్గాలు స్టాల్స్ సందర్శించారు. అనంతరం కార్మికుల ఉద్దేశించి సందేశాన్ని ఇచ్చారు .12:40 నిమిషాలకు పోచంపల్లి నుండి హెలికాప్టర్‌లో హైదరాబాద్‌కు బయల్దేరారు. మంత్రులు అధికారులు రాష్ట్రపతికి ఘనంగా వీడ్కోలు పలికారు. సుమారు.500 మంది భద్రత సిబ్బందితో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు, పోలీసు ఉన్నత అధికారులు ఏర్పాటు చేశారు.

చేనేత కళాకారులతో ముఖాముఖి

ప్రత్యేక టై అండ్ డై నమోనాను అందజేసిన పుట్టబత్తిన సుగుణ

నవ తెలంగాణ- భువనగిరి

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము భుదాన్‌పోచంపల్లి సందర్శనకు విచ్చేసిన సందర్భంగా చేనేత కళాకారులు ,కార్మికులతో వేదిక వద్ద ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు వేదిక మీద మాట్లాడారు. ముందుగా రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు ధనసరి అనసూయ సీతక్క రాష్ట్రపతికి పోచంపల్లి ఇక్కత్ చీరలను అందజేశారు. పుట్టబత్తిన సుగుణ వివిధ రంగులతో డబుల్ ఇక్కత్ దేశ పటాన్ని తయారుచేసిన వస్త్రాన్ని అందజేశారు. చేనేత కార్మికులు మాట్లాడుతుండగా వారిని వేదిక మీదికి రావాల్సిందిగా విజ్ఞప్తి



చేశారు.

ఆజాద్ కా అమృత్ పథకం బాగుంది

పుట్టబత్తిన సుగుణ

టై అండ్ డై లో 40 ఏండ్లఅనుభవం ఉన్న పుట్ట బత్తిన సుగుణ వేదిక మీద ఉన్న రాష్ట్రపతితో వేదిక కింది నుండి మాట్లాడుతుండగా రాష్ట్రపతి కోరిక మేరకు ఆమె వేదిక ఎక్కారు. ఈ సందర్భంగా ఆమె పలు అంశాలను ప్రస్తావించారు. ఆజాద్ కా అమృత్ ద్వారా చేనేత పరిశ్రమ గుర్తింపు వస్తుందన్నారు. పదివేల రంగులతో డబుల్ ఇక్కత్ 120 మాశ్చరైజ్ కాటన్ తో దేశభక్తి ఐక్యత ఉండే విధంగా వస్త్రం తయారు చేసినట్లు తెలిపారు.

అధునాతన డిజైన్లు రూపొందించాలి

భోగ సరస్వతి,కొండ లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర పురస్కార్ గ్రహీత

శాస్త్ర సాంకేతికతను ఉపయోగించి అధునాతనమైన డిజైనర్ రూపొందించాలి. డబుల్ ఇక్కత్ పై 45 ఏళ్ల అనుభవం ఉంది. చిరక ద్వారా నూలు తీసి మశ్చరైజ్ కాటన్ ద్వారా వస్త్రాలను తయారు చేస్తూ ఏకోవట్ ముడిసరుకు వాడుతున్నాం. పరిశ్రమ మరింత అభివృద్ధి చెందేందుకు రాష్ట్రపతి సహకరించాలి.

డిపోను ఏర్పాటు చేయాలి

కూరపాటి వెంకటేష్

ఎస్ హెచ్‌డిసి సంస్థ ద్వారా యారన్ కొనుగోలు చేసి మగ్గాలు నడుపుతున్నాం. 15శాతం సబ్సిడీ ఇస్తున్నారు. సరైన సమయంలో నూలు దొరకడం లేదని ఉత్పత్తికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పోచంపల్లిలో యారన్ డిపో ప్రారంభించాలి.

పోచంపల్లి చేనేత గర్వ కారణం, లోక శ్యాం కుమార్

చేనేత కళాకారులుగా తమ రూపొందిస్తున్న వస్త్రాలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు రావడం గర్వకారణంగా ఉంది. నిజాం కాలంలో ఇక్కడ కాటన్ రుమాల్ తో పాటు వస్త్రాలు పెద్ద ఎత్తున తయారయ్యాయి. అరబ్ దేశాలకు వస్త్రాలరుణాలు ప్రత్యేకంగా చీరలు ఎగుమతి ఐఐటి . నేడు భూదాన్ పోచంపల్లి సిల్క్ సిటీ అంటున్నారు రాష్ట్రీయ సంస్థను ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తే బాగుంటుంది. జీవన పరిస్థితులు మెరుగుపరడానికి స్థానికంగా ఐఐటి ఎస్ ఎఫ్ టి లాంటి శాస్త్ర సాంకేతిక సంస్థలు స్థానికంగా ఏర్పాటు చేసి కార్మికులకు శిక్షణ ఇప్పించాలి. ఆజాద్ క అమృత్ కౌశల్ భారత ద్వారా సేవలు అందుతున్నప్పటికీ మరింత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి.

ప్రచారం నిర్వహించాలి,డిస్కౌంట్లు ఇప్పించాలి

కూరపాటి వెంకటేశం

పోచంపల్లి చేనేత కార్మికులు డిమాండ్ మేరకు వస్త్రాలను





తయారు చేస్తున్నారు.ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందినప్పటికీ అనుకూనంత ప్రచారం లేదు, కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున ప్రచారానికి స్వీకారం చుట్టి అమ్మకాలు జరిగే విధంగా కృషి చేయాలి.చేనేత నుండి తయారు చేసే చేనేత వస్త్రాలకు మిల్లుల నుండి తయారు చేసే వస్త్రాలతో పోటీని తట్టుకోలేకపోతున్నారు. చేనేతకు ప్రత్యేకమైన బ్రాండింగ్ ఇవ్వాలి. ప్రత్యేకమైన ఇక్కత్ వస్త్రాలు డిజైన్లు తమ చేతితో రూపొందిస్తుండగా కొందరు పవర్ లోన్ ద్వారా తయారుచేసి తమ డిజైన్లను ప్రింటింగ్ వేస్తున్నారు. వాటిని నిషేధించాలి. తమ తయారు చేసే వస్త్రాలకు ఖర్చులు పెరుగుతాయని మార్కెట్లో వాటి అమ్మకాల కోసం డిస్కౌంట్లు ఇప్పించాలి.

పర్యటనలో అపశ్రుతి

భువనగిరి/ పోచంపల్లి

ద్రౌపతి ముర్ము హెలికాప్టర్ లాండింగ్ సమయంలో గాలికి పోలీసులు ఎగిరి పడడంతో గాయాల పాలయ్యారు. ఈ ఘటనలో ఏసీపీకి, మరోఇద్దరు కానిస్టేబుల్ కు స్వల్ప గాయాలయ్యాయి. వైమానిక శాఖకు సంబంధించి మూడు హెలిక్యాప్టర్లు ల్యాండింగ్ సమయంలో తిరిగి పైకి లేస్తున్న సమయంలో వీచిన గాలితో చుట్టుపక్కల మొత్తం దుమ్ము దూళి పెద్ద ఎత్తున ఎగిరి పడ్డాయి.

ఊపిరి పీల్చుకున్న ప్రభుత్వ యంత్రాంగం

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పోచంపల్లి పర్యటన సందర్భంగా పది రోజులుగా ఏర్పాట్లలో ప్రభుత్వ యంత్రాంగం నిమగ్నమయ్యారు. యాదాద్రి భువనగిరి జిల్లా జిల్లా పరిషత్ సమావేశాన్ని మంగళవారం ప్రత్యేక అనుమతితో ప్రభుత్వ అధికారులు అర్థాంతంగా ముగించుకొని వేదిక సుమారు 1500 మంది ప్రభుత్వ అధికారులు , 500 మంది పోలీస్ యంత్రాంగం తో పాటు ప్రత్యేక కేంద్ర ప్రభుత్వ బలగాల పర్యవేక్షణలో పర్యటన జరిగింది రాష్ట్రపతి ప్రత్యేకమైన వైమానిక దళానికి చెందిన హెలికాప్టర్లో వచ్చారు. ట్రాఫిక్ నియంత్రణ భద్రత ఏర్పాట్లపై ప్రత్యేకమైన దృష్టి సారించారు. మూడు రోజులుగా ఈ ప్రాంతానంత తమ పరిగణంలోకి తీసుకొని నిఘా పెట్టారు పర్యటన సజావుగా సాగడంతో పారు ఊపిరి పీల్చుకున్నారు.

నవతెలంగాణ
2
సూర్యాపేట
గురువారం | డిసెంబర్ 21. 2023 | www.navatelangana.com

హుజూర్‌నగర్ సబ్ డివిజన్ అధ్యక్షునిగా బాబునాయక్

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలో కాంగ్రెస్,ఐఎన్‌టీయూసీ అనుబంధ యూనియన్ అయిన 327 హుజూర్‌నగర్ డివిజన్ బాడీ సమావేశం నిర్వహించారు.సమావేశంలో హుజూర్‌నగర్ సబ్ డివిజన్ 327 అధ్యక్షునిగా బాబునాయక్,జూనియర్ లైన్‌మెన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో హుజూర్‌నగర్ సెక్షన్ నాయకులుగా బరిగల మట్టపల్లి,గరిడేపల్లి నుండి బచ్చలకూరి వెంకటేశ్వర్లు ,పాలకవీడు సెక్షన్ నుండి సుధీర్,మఠంపల్లి సెక్షన్ నుండి స్వాముల సుధాకర్‌రెడ్డిని ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో 327 జిల్లా నాయకులు కంది బండ వెంకటేశ్వర్లు. ధర్మాన నర్సింహారావు, రమణారెడ్డి,నాగరాజు, రంగారావు,నర్సారావు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి పడిపూజ

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులో గల సన్నిధానం అయ్యప్ప స్వామి నామస్మరణతో మారు మోగింది.సన్నిధానం నిర్వాహకులు గాలి శ్రీనివాస్‌నాయుడు ఆధ్వర్యంలో బుధవారం మహా పడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.వేద పండితులు విష్ణుబోట్ల. హ ప్రసాద్‌శర్మ మంత్రోచ్చారణలతో శివుడికి, అయ్యప్ప స్వామికి, నవరస,పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి అనంతరం స్వామివారిని ప్రత్యేకంగా తీరొక్క పూలతో అలంకరించి ఊరేగించారు.విశేష హారతులు, నీరాజన మంత్రపుష్పాలు, 18 మెట్లకు జ్యోతులు వెలిగించి అత్యంత వైభవంగా పూజలు నిర్వహి ంచారు.అయ్యప్ప మాలధారులు, భక్తులు అయ్యప్ప భక్తి గీతాలు ఆలపించడంతో పాటు నృత్యాలు చేసి అలరించారు. భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



ఎట్టకేలకు ప్రధాన రహదారి నిర్మాణానికి మోక్షం

- మంత్రి ఉత్తమ్‌చొరవతో రోడ్డుపై వేసిన కేసులు విత్ డ్రా

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రధాన రహదారి నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న హైకోర్టులో వేసిన కేసులు వేసిన కక్షిదారులు కొణతం వెంకట్‌రెడ్డి, కస్తాల శ్రావణ్, జితేందర్‌రెడ్డి ,రణపొంగు నాగయ్య, తేజావత్ రాజా, వేముల వరలక్ష్మి, బొల్లెద్దు ధనమ్మ పలువురు రోడ్డు నిర్మాణం చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఇవాళ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నలమాధ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో రోడ్డు నిర్మాణం పై కోర్టులో ఉన్న కేసుల ఉపసంహరణకు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డితో పాటు స్థానిక మున్సిపల్‌చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చొరవ తీసుకున్నారు మిర్యాలగూడ రోడ్డు నుండి పాత బస్టాండ్ వరకు వాహనాలు వచ్చే రహదారి పనులతో ప్రధాన రహదారి సీసీ చేయడం కూడా ఒకటి ఉంది. ఈ పనులు మున్సిపాలిటీ పాలకవర్గం తీర్మానం ప్రకారం చేపట్టాల్సి ఉండగా ప్రజా ఆరోగ్య శాఖకు అప్పగించారు.మున్సిపాలిటీకి కేటాయించిన నిధులను ప్రజారోగ్య శాఖకు కేటాయించడం ఏంటని మునిసిపాలిటీ పాలకవర్గం అభ్యంతరం తెలిపినా పట్టించుకోలేదు.ఇదే రహదారి వెంట పైపులైన్ పనులకు మొదట రూ.46 లక్షల అంచనా వేసి తర్వాత అదే పనిని రూ.88 లక్షలకు అంచనా వ్యయం పెంచారు.అంచనా వ్యయం ఇంత భారీగా





బచ్చలకూరి ప్రకాష్ కేసులను విత్ డ్రా చేసుకున్నారు. దీంతో రోడ్డు నిర్మాణానికి మోక్షం లభించింది. మూడున్నర సంవత్సరాలకు పైగా కోర్టులో కేసులు ఉండడంతో ఈ రోడ్డు నిర్మాణం చేయలేకపోయారు.పట్టణంలోని ప్రజల యాతన వర్ణనాతీతం. రోడ్డు పూర్తిగా గుంతల మయం కావడంతో అనేకమార్లు ధాన్యం బస్తాలతో వెళ్తున్న ట్రాక్టర్లు ఒకవైపుకు ఒరిగి బస్తాలు కూలిపోయేవి ధాన్యాన్ని ఇళ్లకు, మిల్లులకు తీసుకు వెళుతున్న ట్రాక్టర్లు ఒకవైపు ఒరిగి బస్తాలు కూలిపోవడం తరచుగా జరిగేది. బస్తాలు కింద పడడంతో బస్తాలు పగిలి ధాన్యం రోడ్డు మీద పడిపోయేది రోడంత పూర్తిగా గుంతలమయంగా మారి లారీలు బస్సులు తిరగడానికి అవకాశం లేకుండా ఉండిపోయింది.ఇటువంటి పరిస్థితుల్లో ఒకవైపు నిర్మాణం చేశారు మిర్యాలగూడ రోడ్డు వైపు వెళ్లే మరోవైపు శిథిలమై ఉంది రోడ్డు వైపు వాహనాలు వెళుతుండడంతో రాంగ్ రూట్లో వస్తున్నారని వాహనదారులపై పోలీసులు కేసు నమోదు చేసి జరిమానా విధించేవారు. ఈ విధంగా అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొన్నారు ముఖ్యంగా ఈ రోడ్డుకు ఒక సైడు మంచినీటి పైపులైన్ల అంచనా వ్యయం మార్చడం వల్లనే రోడ్డు పనులు ఆగిపోయాయి.2019 ఉపఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించినందుకు సీఎం ప్రత్యేక నదుల నుంచి హుజూర్‌నగర్ మున్సిపాలిటీకి రూ.25 కోట్లు మంజూరు చేశారు వాటితో 19 పనులు చేయాలని ప్రతిపాదనలు పంపగా ప్రభుత్వం వాటికి మంజూరు ఇచ్చింది. ఈఎస్డిఎఫ్ వెంచటమేందని కాంగ్రెస్ కౌన్సిలర్లు అభ్యంతరం వ్యక్తం చేస్తూ కోర్టును ఆశ్రయించారు .వాదోపవాదాలు విన్న తర్వాత కోర్టు ప్రజారోగ్య శాఖ పనులు చేసేందుకు అనుమతి ఇవ్వడంతో ఒకవైపు రహదారి సీసీ పనులను పూర్తి చేశారు.మరోవైపు పైపులైన్ల అంచనా వ్యయం భారీగా పెంచడంతో కేసు పెండింగ్‌లో ఉంది.అప్పటినుండి రహదారి నిర్మాణానికి మోక్షం లేకపోవడంతో ఏండ్ల తరబడి పట్టణ ప్రజలు అనేక అవస్థలు పడ్డారు.ఆ రోడ్డుపై ప్రయాణం చేయాలంట అని నరకం చూశారు.చివరికి కోర్టులో కేసులు వితరా కావడంతో రోడ్డు నిర్మాణానికి మోక్షం లభించింది. కోర్టు ఆర్డర్ కాపీ అందగానే పనులు కాంట్రాక్టర్‌కు అప్పజెప్పి చేపట్టడానికి మున్సిపాలిటీ పాలకవర్గం సిద్ధమవుతుంది.

గంజాయి, డ్రగ్స్ రవాణా చేసినా,సేవించినా కఠినచర్యలు

- డీఎస్పీ నాగభూషణం

నవతెలంగాణ-తుంగతుర్తి



గంజాయి,డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలు రవాణా చేసిన,సేవించిన అట్టి వారిపై కఠినమైన చర్యలు తప్పవని సూర్యాపేట డీఎస్పీ నాగభూషణం హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌ను వార్షిక తనిఖీలో భాగంగా సందర్శించి మాట్లాడారు. మాదకద్రవ్యాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులతోపాటు కఠిన చర్యలు తీసు కుంటా మన్నారు.మత్తు పదార్థాలకు బానిసై నిండు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని కోరారు.ప్రపంచ మానవాళి పురోభివృద్ధికి పెనుబూతమైన గంజాయి బ్రౌన్‌షుగర్,కొకైన్ లాంటి మాదకద్రవ్యాలు వినియోగం వల్ల ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లు తుందన్నారు.ముఖ్యంగా యువత విద్యార్థులు దీని బారిన పడుతున్నారని అన్నారు.గంజాయి అనేది సైకో యాక్టివ్ డ్రగ్ అని, మాధకద్రవ్యాలు వాడడంతో అనేక దుష్ఫలితాలు కలుగుతాయన్నారు. దీనివల్ల మానవుడి ఆలోచన శక్తి నశించి యువత నేరాల బాట పడతారన్నారు.యువత చెడు అలవాట్లకు లోను కాకుండా సక్రమమైన మార్గంలో నడవాలన్నారు.మాదకద్రవ్యాలు రవాణా చేయడం, సేవించడం చట్టరీత్యా నేరమని, అందుకు పాల్పడిన వారిపై మాదకద్రవ్యాల చట్టాల ప్రకారం శిక్షలు తప్పవన్నారు.మాదకద్రవ్యాలు రవాణా చేసే వారి సమాచారం సేకరించి పోలీసులకు సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతా మన్నారు.లేనిపక్షంలో 100 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు.అంతేగాక జిల్లాలో ఎవరైనా ఇసుక అనుమతులు లేకుండా అక్రమ రవాణాకు పాల్పడితే వారి వాహనాలను సీజ్ చేయడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఎస్సై ప్రవీణ్‌కుమార్,సిబ్బంది పాల్గొన్నారు.

సర్పంచ్ అభ్యర్థి ఎవరోనని పల్లెల్లో గుసగుస!

- వేడెక్కుతున్న పల్లె రాజకీయాలు

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది.శాసనసభల ఎన్నికల అనంతరం గ్రామాలలో ఎలక్షన్ హడావుడి మొదలైంది. గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థి ఎవరు అని ప్రజలు గుసగుసలు పెట్టుకుంటున్నారు.ఆత్మకూరుఎస్ మండలంలోని 30 గ్రామ పంచాయతీల లో 4 గ్రామ పంచయతీలు మినహా ఇప్పటివరకు అధికార పార్టీగా ఉన్న బీఆర్ఎస్ దాదాపుగా అన్ని గ్రామ పంచాయతీలలో సర్పంచ్,ఎంపీటీసీ లను కైవసం చేసుకుంది. ప్రస్తుతం సూర్యాపేట శాసనసభ్యులుగా జగదీశ్ రెడ్డి గెలుపు పొందగా బీఆర్ఎస్ అధికారాన్ని కోల్పోయింది. సూర్యాపేట నియోజకవరం నుండి దామోదర్‌రెడ్డి ఓటమి చెందగా కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది.మండలంలోని దాదాపుగా అన్ని గ్రామ పంచాయతీలు బీఆర్ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులుగా సర్పంచ్, ఎంఎ టీసీలుగా గెలుపొందారు. ప్రస్తుతం గ్రామాలలో కాంగ్రెస్ అధికార పార్టీగా ఉండటం వలన ప్రతి గ్రామంలో కాంగ్రెస్ నుండి సర్పంచి పదవిపై ఆశలు పెంచుకుంటున్నారు. గ్రామాలలో సర్పంచి ఎవరని గుస గుసలాడుతూ ఉన్నారు.ఇప్పటికే గ్రామాలలో వాట్సాప్ గ్రూప్‌లలో రాజకీయ పార్టీలు చర్చలు చేస్తున్నారు.రాజకీయ పార్టీలు అభ్యర్థులు ఆర్థికపరమైన బలంతో ఉన్న వారిని వార్డు సభ్యుల లోను సైతం ఆర్థిక బలంతో పాటు ప్రజలలో మంచిపేరు నమ్మకం ఉన్న వారిని బలమైన ఓటు బ్యాంకింగ్ ఉన్న కుటుంబాలను ఎంపిక చేయాలని చర్చలు జరుగుతున్నాయి.ఇటీవల మండలంలో కొంతమంది నాయకులు పార్టీలు మారారు.30 గ్రామపంచాయతీలలో అదృష్టవంతులు ఎవరో వేచిచూడాల్సి ఉంది.



స్థానికంగా ఉండి అందరికీ అండగా ఉంటా

నవతెలంగాణ-తిరుమలగిరి



తుంగతుర్తి నియోజకవర్గంలో తాను బీఆర్ఎస్ కార్యకర్తలకు, నాయకులకు, ప్రజా ప్రతినిధులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ.. అందరికీ అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. బుధవారం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని తన నివాసంలో జరిగిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ప్రసంగించారు. ప్రజలు ఎవరు అధైర్యపడవద్దని, ప్రజలు మార్పు కోరుకున్నారని ప్రజాతీర్పును గౌరవించాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం కోసం ఎన్నో ఉద్యమాలు చేసి తాను ఎమ్మెల్యేగా గెలిచిన రెండు పర్యాయాలు తుంగతుర్తి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని చెప్పారు. తనను రెండుసార్లు అసెంబ్లీకి పంపించిన నియోజకవర్గ ప్రజలు నేను రుణపడి ఉంటానని తెలిపారు. నియోజకవర్గంలో రెండు పర్యాయాలు తన గెలుపు కోసం కృషి చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు ప్రజాప్రతినిధులకు అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. కార్యకర్తలు కొంతమంది చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మి అధైర్యపడొద్దన్నారు.త్వరలో జరగనున్న స్థానిక సంస్థలతోపాటు పార్లమెంట్ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులు గెలుపు కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.ఈ సమావేశంలో జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జాదీపికా యుగంధర్‌రావు, రైతుబంధు జిల్లాఅధ్యక్షులు రజాక్,రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ మాజీ చైర్మెన్,బీఆర్ఎస్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొమ్మినేనిస్రవంతి సతీష్‌కుమార్., మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజనీ రాజశేఖర్, వైస్ చైర్మెన్ సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, కల్లెట్లపల్లి ఉప్పలయ్య, కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, గుండగాని సోమేశ్, తాటికొండ సీతయ్య, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, మోడేపు సురేందర్, తెడ్డు భాస్కర్, కల్లెట్లపల్లి శోభన్‌బాబు, నాని తదితరులు పాల్గొన్నారు.



ప్రేమతత్వమే క్రీస్తు సందేశం

- మేరీమదర్ పాఠశాల ప్రిన్సిపాల్ మేరీ విజ్జి

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రేమతత్వమే క్రీస్తు సందేశమని, క్రీస్తు చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని మండల కేంద్రంలోని మేరీమదర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపాల్ మేరీ విజ్జి అన్నారు.బుధవారం ఆపాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించి మాట్లాడారు.క్రీస్తు జన్మదినం అందరికీ పవిత్రమని,యేసు లోకాన్ని ఉద్ధరించడానికి అవతరించాడని,ప్రభువైన యేసు మానవాళికి ఆదర్శనీయుడన్నారు. అందరూ క్షమాగుణం,సేవా భావం, మానవత్వం కలిగి ఉండాలన్నారు. క్రీస్తు దీవెనలతో అందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో జీవించాలని,కులమతాలకు అతీతంగా మెలగాలన్నారు.ఏసుక్రీస్తు బోధనలు అనునిత్యం అనుసరించదగిన మార్గదర్శకాలన్నారు.ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్ని ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలో మేనేజర్ అలేసియా, వైస్ ప్రిన్సిపాల్ మేరీ రిన్సీ, సిస్టర్ హెలెన్, సిస్టర్ జ్యోతి, సిస్టర్ మరియ,స్టాఫ్ సెక్రెటరీ అనిత, వైస్ సెక్రెటరీ అశోక్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ



నవతెలంగాణ-నూతనకల్

మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను డీఎస్పీ నాగభూషణం బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించి కేసుల నమోదు ప్రక్రియ వివరాలను అడిగి తెలుసుకున్నారు.పోలీస్‌సిబ్బందికి చట్టపరమైన విధి విధానాలపై సలహాలు సూచనలు ఇవ్వడంతోపాటు ప్రజలతో మమేకమై నేరాల సంఖ్యను తగ్గించడానికి, ప్రజలను ప్రశాంత వాతావరణలో ఉంచేందుకు ప్రతి ఒక్క రక్షకుడు కృషి చేయాలని ఆదేశించారు.అనంతరం మండల కేంద్రంలోని విజయమేరీ పాఠశాలలోని విద్యార్థులకు సైబర్‌నేరాలపై అవగాహన కల్పించారు.ఫోన్ పే,గూగుల్ పే,బ్యాంక్ అకౌంట్ తదితర ఎకౌంట్ల పిన్ నెంబర్, ఓటిపి నెంబర్లను ఎట్టి పరిస్థితుల్లో ఇతరులకు తెలియజేయ నివ్వరాదన్నారు. ఎవరైనా సైబర్ నేరగాళ్లు మీ ఎకౌంట్లను హ్యాక్ చేసినట్లయితే 1930 నెంబర్ కు వెంటనే ఫోన్ చేసి వివరాలను తెలియ పరిచినట్లయితే మీ ఎకౌంటుకు రక్షణ కల్పించే ఏర్పాటు చేయవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో విజయమేరి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ సబీనా, ఏఎస్ఐ వెంకట్ రెడ్డి,హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య, అమృత్,విజయ్ కృష్ణ,శ్రీనివాస్,హరి,నారాయణ, తిరుపతయ్య,నరేష్,బాలకృష్ణ, పాల్గొన్నారు.



సీనియర్ విద్యార్థులు జూనియర్లకు మార్గదర్శకంగా ఉండాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు మార్గదర్శకంగా నిలవాలని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలచైర్మెన్ డాక్టర్ నీలా సత్యనారాయణ అన్నారు. బుధవారం పట్టణంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లమా ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగత వేడుకలు తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఏర్పాటుచేసిన వీడ్కోలు వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కళాశాల స్థాపించిన నాటి నుండి నేటి వరకు వేలాదిమంది విద్యార్థులు ఉన్నత విద్యలు పూర్తిచేసి దేశ విదేశాల్లో ఉన్నత స్థాయి ఉద్యోగాలు ఉన్నారని జూనియర్ విద్యార్థులు వారిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు.కళాశాల అకాడమిక్ అడ్వైజర్ పోతుగంటి నాగేశ్వరరావు, అకడ మిక్ అడ్వైజర్ డాక్టర్ సీహెచ్.నాగార్జునరావు మాట్లాడుతూ కళాశాల యాజమాన్యం విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తుందన్నారు. ఉన్నత ప్రమాణాలతో కళాశాల రాష్ట్రంలో పేరుగాంచిందన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్ని అలరించాయి. కళాశాల ప్రిన్సిపాల్ గాంధీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హెచ్వోడీలు రమేశ్,జనార్దన్, స్రవంతి,నరేష్ రెడ్డి, అజీజ్, తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-కోదాడరూరల్

ఉరేసుకుని వ్యక్తి మృతి చెందిన సంఘటన పట్టణపరిధిలోని లక్ష్మీపురం కాలనీలో మంగళవారం చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణ పరిధిలో లక్ష్మీపురంకాలనీకి చెందిన ఎరగదండ్ల గోపి తండ్రి తిరుపతయ్య(24) డ్రైవర్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.గోపి తన భార్య స్వప్నతో కలిసి హైదరాబాదులో టాటా ఏసీ డ్రైవర్గా పనిచేస్తూ ఉండేవాడు.వీరికి ఒక పాప ఉన్నది. భార్యకు ఈనెల 18న తన తల్లి వద్దకు వెళ్తున్నానని అని చెప్పి కోదాడకు వచ్చాడు.గోపి ఆర్థిక ఇబ్బందులు తాళ్లలేక ఎవరూ లేని సమయంలో ఈనెల 19వ తేదీన ఇంట్లో ఉరివేసుకుని మృతిచెందడంతో మృతదేహాన్ని పట్టణంలోని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతునిభార్యస్వప్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు టౌన్ ఎస్సై రాఘవేందర్‌రెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మున్సిపల్ చైర్‌పర్సన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అధికారులు

నవతెలంగాణ-సూర్యాపేట



మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా బుధవారం స్థానిక 9 వార్డులోని ఆమె నివాసానికి అధికారులు ఇంటికి వెళ్ళి శు భాకాంక్షలు తెలియజేశారు. మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డితో పాటు అధికారులు, సిబ్బంది ఈ సందర్భంగా ఆమెతో కేక్ కట్ చేయించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నాలుగేండ్ల నుండి తమకు అండగా నిలిచారని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలు, పట్టణ పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ సిబ్బందికి ప్రోత్సాహం అందించిన చైర్‌పర్సన్ నిండునూరేళ్ల జీవించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ జీకేడీ.ప్రసాద్, డీఈ సత్యారావు, ఇన్‌చార్జి మేనేజర్ ఆర్వో జ్ఞానేశ్వరి, ఏఈలు సుమంత్, వరుణ్, రాజిరెడ్డి, శివప్రసాద్, శానిటరిఇన్‌స్పెక్టర్లు సారగండ్ల శ్రీనివాస్,జనార్దన్‌రెడ్డి, సతీష్ ఆర్ఐలు శివరాంరెడ్డి, గౌసుద్దిన్, సమి, ఇంజనీరింగ్ విభాగం ఎస్ఎస్ఆర్ ప్రసాద్,జవాన్లు వేణు,వెంకన్న, శ్రవణ్, కమ్రుద్దిన్,మల్లేష్,శ్రీను, ప్రసాద్, అక్బర్, సాయి,నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

కోదాడ డిపోకు వెండి బహుమతి

నవతెలంగాణ-కోదాడరూరల్



ఇంధన పొదుపు విభాగంలో రాష్ట్రస్థాయిలో కోదాడ డిపోకు వెండి బహుమతి బుధవారం లభించిందని ని డిపో మేనేజర్ శ్రీహర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్ మెంట్ కార్పొరేషన్ వారు అందించే టెస్కా అవార్డ్సను హైదరాబాద్‌లోని విశ్వేశ్వరయ్య భవన్, ఖైరతాబాద్ నందు బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన చందన్ మిత్ర చేతుల మీదుగా కోదాడ డిపో తరపున డిపో మేనేజర్ శ్రీ హర్ష బహుమతి అందుకున్నారు.ఈ కార్యక్రమంలో డిపో తరపున సుగుణాకర్, శివకుమార్,జీఎం రావు, డ్రైవర్ రంజాన్ తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్టీయూసీ మండల అధ్యక్షులుగాబచ్చలకూరి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-గరిడేపల్లి



మండల పరిధిలోని కల్మల్ చెరువు గ్రామానికి చెందిన మండలం ఐఎన్టీయూసీ అధ్యక్షులుగా బచ్చలకూరి వెంకటేశ్వర్లునుబుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు జరిగిన హుజూర్‌నగర్ డివిజన్ విద్యుత్ 327 ఐఎన్టీయూసీ యూనియన్ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలంలోని కార్మికుల సమస్యలపై దృష్టి పెట్టి ఆ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.327 విద్యుత్ ఐఎన్టీయూసీ యూనియన్ బలోపేతం చేసేందుకు పాటుపడతానని తెలిపారు.తన ఎన్నికకు సహకరించిన కేవీ సురేష్,ధర్మారావు, రంగారావు, సైదులు, నాగరాజులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యే పద్మావతికి సన్మానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతిరెడ్డిని కాంగ్రెస్ హుజూర్‌నగర్ నాయకులు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన వంతు సహకారం చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్, కాంగ్రెస్ నాయకులు దొంతగాని శ్రీనివాస్‌గౌడ్,చక్కెర వీరారెడ్డి, ముడెం గోపిరెడ్డి, కడియాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అరకిలో గంజాయి పట్టివేత

నవతెలంగాణ కోదాడరూరల్

పట్టణంలో గంజాయిని వ్యాపారంగా చేసుకుని అమ్ముతున్న కొంతమంది వ్యక్తుల వద్ద నుండి అరకిలో గంజాయి ని పోలీసులు స్వాధీనం చేసుకొని వారిని అరెస్టు చేసిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన అవిడి రాఘవ, ముడియాల వీర సాయి రెడ్డి, గంధం సునిల్ అను వ్యక్తులు గంజాయికి అలవాటు పడి గత కొంత కాలంగా గంజాయి సేవిస్తున్నారు. డబ్బులు లేక పోవడంతో ఆంధ్రాలోని గుర్తు తెలియని వ్యక్తుల వద్ద గంజాయి కొనుగోలు చేసుకొని వచ్చి అందులో కొంత వీరు సేవించి మిగతా గంజాయిని పాకెట్స్ గా చేసి ఒక్కొక్క పాకెట్ ను రూ. 500 చొప్పున అమ్ముచున్నారు. అదేవిదంగా వారం రోజుల కింద దాచేపల్లి నుండి గంజాయి కొనుగోలు చేసుకొని వచ్చి కొంత సేవించి మిగతా గంజాయిని పాకెట్స్ గా తయారు చేసి అమ్మటకు స్కూటి మీద తీసుకొని వెలుచుండగా బుధవారం ఉదయం కోదాడలోని హుజూర్ నగర్ ఫ్లై ఓవర్ వద్ద ముగ్గురు వ్యక్తులను పట్టుబడి చేసి వారి వద్ద నుండు అర కీజీ గంజాయిని స్వాధీనమ్ చేసుకొని పంచనామా నిర్వహించి పోలీసు స్టేషన్ కు తీసుకొని వచ్చి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

మహిళలకు ఉచిత ప్రయాణాన్ని సవరించాలని వినతి

నవతెలంగాణ-తిరుమలగిరి

మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని సవరించాలని కోరుతూ బుధవారం ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్లతో కూడిన నివేదికను తహసీల్దార్ రమణారెడ్డికి అందజేశారు.ఆర్టీసీ బస్సులో ఈ మహిళా ఉచిత ప్రయాణాన్ని తెల్ల రేషన్ కార్డు ఉన్న పేద మహిళలకు ఉచిత ప్రయాణ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.ఆర్టీసీ బస్సులలో తెల్ల రేషన్ కార్డు ఉన్న పేదలైన ఇంటిని పోషించే పురుషులకు కూడా ఉచిత ప్రయాణం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ బస్సులలో ఈ ఉచిత ప్రయాణం ప్రభావం ఆటో కార్మికులకు పై పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రచార కమిటీ సభ్యులు పేరాల శ్రీనివాస్, తిరుమలగిరి మండల కమిటీ సభ్యులు అందీప్, బాలస్వామి, ఉదయ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
గురువారం | డిసెంబర్ 21, 2023 | www.navatelangana.com

గ్రామపంచాయతీ అభివృద్ధి బకాయి బిల్లులు చెల్లించాలి

నవ తెలంగాణ -ఆలేరు టౌన్

గ్రామపంచాయతీలో చేపట్టిన అభివృద్ధి పనుల బిల్లులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని, రాఘవాపురం గ్రామ సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు, బక్క రాంప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలలో అభివృద్ధి పనులకు చేసిన బిల్లులు ఇంతవరకు రాకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం ఈ బకాయిల బిల్లుపై చొరవ తీసుకొని వెంటనే విడుదల చేయాలని కోరారు. 2024 జనవరి 31వ తేదీ వరకు సర్పంచ్ల కాలం ఉండి తదనంతరం ఫిబ్రవరి 1 నుండి అధికారుల పాలన కాకుండా ఉన్న సర్పంచులకే ఆరు నెలలు పదవి కాలం పొడిగించాలని కోరారు.

క్రిస్మస్ వేడుకలకు ఏర్పాట్లు

నవతెలంగాణ -ఆలేరు టౌన్

ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో ఈనెల 22న క్రిస్మస్ వేడుకలు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనుంది. అందుకు యాదాద్రి భువనగిరి జిల్లా మైనార్టీ శాఖ అధికారులు షదికాన ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేస్తున్నారు. మైనార్టీ అధికారి యాదగిరి ఆధ్వర్యంలో క్రిస్టమస్ వేడుకల నిర్వహణకు కమిటీ వేశారు. కమిటీ అధ్యక్షులుగా డేవిడ్ జ్ఞాన కుమార్ కి బాధ్యతల అప్పగించినట్లు తెలుస్తోంది. నియోజకవర్గం లోని పాస్టర్స్ కో ఆప్షన్స్ సభ్యులు కలిసి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించారు. క్రిస్టమస్ వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వ విప్పు , ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హాజరుకానున్నారు.



ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ధర్నా

నవతెలంగాణ -భువనగిరిరూరల్

నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నాగపురి యాదగిరి అధ్యక్షతన 200 మందిపేదలు బుధవారం తహసీల్దార్‌కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడారు. ప్రతి కుటుంబానికీ 150 గజాలు స్థలం ఇవ్వాలని, ఇండ్ల నిర్మాణానికి 6 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏషాల అశోక్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య నాగపురి యాదగిరి పాలకూరి ప్రవీణ్ నాయుడు దుర్గాప్రసాద్ రాపాక బాలమ్మ జంగాల వెంకటమ్మ రంగ జంగమ్మ రంగస్వామి చిలుకల సత్తి ముదుగుల పెంటయ్య ముదుగుల ఉప్పలయ్య పాల్గొన్నారు.



బుక్స్ పంపిణీ

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని బోయినపల్లి కంచల్ తండా ప్యారావరం, ప్రాథమిక పాఠశాలలో ది వర్క్ ఫోర్స్ స్ట్రీట్ సెంట్ అన్నస్ అను స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు సుమారు 200 స్కూల్ బ్యాగ్స్, బుక్స్, సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ వారికి స్కూల్ ఉపాధ్యాయులు పిల్లలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రెసిడెంట్ గ్రంథ, అసోసియేట్ ప్రెసిడెంట్ కిరణ్మయి హెచ్ఆర్ మనస్వి ఆ సంస్థకు సంబంధించిన సిబ్బంది, ఆ గ్రామాల యువకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నర్సింహకు నివాళులు

నవతెలంగాణ- రామన్నపేట



మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మోటే నరసింహ మృతిచెందగా బుధవారం ఆయన భౌతికాయంపై పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళు లర్పించారు. నివాళులర్పించిన వారిలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, ఎంపిటిసి మహమ్మద్ రెహాన్, కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ నాసర్, జై ల్లా వెంకటేష్, గోదాస్ పృథ్వీరాజ్, గొలుసుల ప్రసాద్, మోటే రమేష్, మోటి మహేష్, సాల్వేర్ ప్రవీణ్, లవణం సాయి, మహమ్మద్ రిజ్వాన్, గోదాసు సాయి, అనిల్ ఉన్నారు.

నేటి సర్వసభ్య సమావేశం వాయిదా

నవతెలంగాణ-నకిరేకల్

అసెంబ్లీ సమావేశాలు ఉన్నందున నకిరేకల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయలో ఈ నెల 21న నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం వాయిదా వేయనున్నట్లు మండల పరిషత్ అధ్యక్షులు బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు తెలిపారు. తదుపరి నిర్వహణ తేదీ త్వరలో ప్రకటిస్తామన్నారు.

జక్కిడి ప్రతాప్ రెడ్డి సేవలు మరువలేనివి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



జక్కిడి ప్రతాప్‌రెడ్డి సేవలు మరువలేనివని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గంగాదేవి సైదులు అన్నారు. బుధవారం మండలంలోని పెద్దకోడూరు గ్రామంలో జక్కిడి ప్రతాపరెడ్డి 9వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జక్కిడి ప్రతాప్ రెడ్డి చౌటుప్పల్ సింగిల్ విండో అధ్యక్షులుగా 4 పర్యాయాలు 18 ఏండ్లు రైతుల మద్దతుతో గెలిచారని అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని మరిచి అహంకారపూరితమైన ధోరణిని అవలంబిస్తే ప్రజలు తిరగబడ్డారన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన మేనిఫెస్టో హామీలనుఅమలు చేయకపోతే ప్రజల పక్షానఎర్రజెండా ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, ఎండి పాషా,గడ్డం వెంకటేష్ చౌటుప్పల్ పట్టణ కార్యదర్శి బండారు నరసింహ పెద్ద కొండూరు సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి జక్కిడి రమణారెడ్డి మండల కార్యదర్శివర్గ సభ్యులు చీర్క సంజీవరెడ్డి, రాగీరి కిష్టయ్య మండల కమిటీసభ్యులు జక్కిడి రాంరెడ్డి,పొట్ట శ్రీను,చింతల సుదర్శన్,కొండే శ్రీశైలం,యాట బాలరాజు,భోరెం శ్రీనివాస్ రెడ్డి, ఇట్టబోయిన శేఖర్,సప్పిడి లక్ష్మారెడ్డి,జక్కిడి కొండల్ రెడ్డి,జేజేరెడ్డి,గోపాల్ రెడ్డి నాయకులు లక్ష్మీపతి, మీసాల శ్రీను,బత్తుల దాసు,సంతోష్ రెడ్డి ఉప సర్పంచ్ జక్కిడి అంజిరెడ్డి,బాల్ రెడ్డి,దేవేందర్ రెడ్డి, లక్ష్మయ్య,సంజీవ పాల్గొన్నారు

కుంభం గెలుపులో మలిదశ తెలంగాణ ఉద్యమకారులది ప్రధాన పాత్ర

- తెలంగాణ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావి సురేందర్ రెడ్డి

నవతెలంగాణ -భువనగిరిరూరల్



తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ అని, సోనియా గాంధీకి కృతజ్ఞతగా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం భువనగిరి తెలంగాణ విద్యావంతుల వేదికను తయారుచేసి భువనగిరిలో కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపు కోసం తెలంగాణ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావి సురేందర్ రెడ్డి ఎంతో కృషి చేశారు. 1997 మలిదశ తెలంగాణ ఉద్యమకారులందరినీ ఏకం చేసి, తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి కృతజ్ఞతగా రాష్ట్రంతో పాటుగా భువనగిరిలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే సభలు, సమావేశాలు నిర్వహించి, కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేశారు. ముఖ్యంగా భువనగిరిలో తెలంగాణ విద్యావంతుల వేదిక తయారుచేసి, భువనగిరి తెలంగాణ విద్యావంతుల వేదిక కన్వీనర్ గా పనిచేసి, భువనగిరి నియోజకవర్గం లోని ఉద్యోగులు, టీచర్లు, నిరుద్యోగులు, డాక్టర్లు, న్యాయవాదులు అందరినీ ఏకం చేసి, కాంగ్రెస్ పార్టీని గెలిపించేలా ప్రణాళికలు రచించారు. ఉన్నత విద్యావంతుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అని, అనిల్ కుమార్ రెడ్డి గత ఎన్నికల్లో ఓడిపోయిన నియోజకవర్గాన్ని అంటిపెట్టుకొని ప్రజల పట్ల సేవా గుణాన్ని కనబరుస్తూ, ప్రజల ఆకాంక్ష మేరకే పనిచేసి, ప్రజలకు అందుబాటులో ఉండడం, భువనగిరి నియోజవర్గానికి చెందిన స్థానిక వ్యక్తి కావడంతో తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో మద్దతు ప్రకటించి, ఆయన గెలుపుకు కృషి చేసినట్లు తెలిపారు. భువనగిరి నియోజకవర్గం భవిష్యత్తులో ఆదర్శ నియోజవర్గంగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే దృష్టికి సమస్యలను ఎప్పటికప్పుడు తీసుకెళ్లి, ముఖ్యంగా అన్ని రంగాల్లోనూ ఆదర్శ నియోజవర్గంగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే కు విజ్ఞప్తి చేయనున్నట్లు తెలిపారు. భువనగిరి నియోజకవర్గంలో అనిల్ కుమార్ రెడ్డి గెలుపు కోసం పార్టీలకతీతంగా పనిచేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

పేదరిక నిర్మూలనకే కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు

నవతెలంగాణ- ఆలేరుటౌన్



పేదరిక నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలుప్రవేశపెట్టిందని ఎంపీడీవో, జ్ఞాన ప్రకాష్ రావు అన్నారు. మండలంలోని కందిగడ్డ గ్రామం లో బుధవారం కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరుతూ గ్రామంలో ప్రధానమంత్రి వికాసత భారత సంకల్పయాత్ర బృందం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ప్రారంభించారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు నిరుపేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టంగుటూరు గ్రామంలో ఎంపిటి, ఎంఏ సలీం ప్రజలనుదేశించి మాట్లాడుతూ గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలు అన్నారు. ఈ కార్యక్రమంలో కంది గడ్డ గ్రామ సర్పంచ్ కేతావత్ సుజాత వీరయ్య నాయక్, , ఎస్బిఐ మేనేజర్, వై చంద్రశేఖర్ ,వివిధ విభాగాల అధికారులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలపై బీఓఎల్ఎఫ్ శిక్షణ

నవతెలంగాణ-డిండి

రాబోయే పార్లమెంట్ ఎన్నికల సంసిద్ధతలో భాగంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి బిఎల్ఓ లకు తహశీల్దార్ ఎన్. తిరుపతయ్య ఆధ్వర్యంలో బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిక్షణకు మాస్టర్ ట్రైనర్స్ గొడుగు శ్రీనివాస్, పెనుగొండ శేఖర్, రేణికుట్ల రాజశేఖర్, హాజరై బిఎల్ఓ లకు ఓటర్ నమోదు ప్రక్రియ, ఓటర్ జాబితా లో మార్పులు చేర్పులు, తుది జాబితా తయారు చేయడం, ఓటర్ జాబితా తయారు చేయడం పై బూత్ లెవెల్ ఆఫీసర్స్ కు శిక్షణ ఇవ్వడం జరిగింది ఈ శిక్షణ కార్యక్రమంలో మండల పరిధిలోని బిఎల్వోలు హాజరయ్యారు . క్షేత్రస్థాయిలో వచ్చే వివిధ సమస్యలపై తగిన శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఇంచార్జ్ యంపీడీఓ డా నియల్ , ఎలక్షన్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

ప్రతీక్ రెడ్డి వర్ధంతి



నవతెలంగాణ- రామన్నపేట

రామన్నపేట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కోమటి రెడ్డి ప్రతీక్ రెడ్డి 12వ వర్ధంతి సందర్భంగా సుభాష్ సెంటర్ లో బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించినారు. అనంతరం రామన్నపేట ఏరియా హాస్పిటల్ లో పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, నాయకులు గోదాస్ శిరీష పృథ్వీరాజ్, ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ బి వీరన్న, ఎంపిటిసి మొహమ్మద్ రెహాన్, మాజీ సర్పంచ్ ఆకవరపు మధుబాబు, నాయకులు జేల్లా వెంకటేష్, సాల్వేరు లింగం, మండల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు నంగునూరి క్రాంతి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మహబూబ్ అలీ, మండల కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ నాసర్, మొహమ్మద్ అక్రమ్, మేడి శంకరయ్య, కొత్తపల్లి అబ్రహం కుమార్, కేశవదాసు వెంకటేశం, వినముల సందీప్, మొహమ్మద్ కరీం, ఎల్ ప్రవీణ్, గొలుసుల ప్రసాద్, మోటే రమేష్, పల్లపు రవి, మోటి మహేష్, మొహమ్మద్ అజార్, గోవర్ధన్, మహమ్మద్ రిజ్వాన్, లవణం సాయి, గోదాసు సాయి, అనిల్, ఉదయ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి : యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి 12వ వర్ధంతి పురస్కరించుకొని డిగ్రీ పీజీ కళాశాల విద్యార్థులకు పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పడగల ప్రదీప్ బుధవారం నోటు పుస్తకాల పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 12 సంవత్సరాల క్రితం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కుమారుడు కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఔటర్ రింగ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. కుమారుడి జ్ఞాపకార్థం పలువురు విద్యార్థులకు విద్యాబోధన ఉపాధి వెంకట్ రెడ్డి కల్పించారన్నారు. ఈకార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు బర్రె నరేందర్, గోపేరాజు, దాసరి మధు, ఉపేందర్, మాధవరెడ్డి, సిద్దిరాజు, ఈశ్వర్ బాబు, నర్సింగ్ రావు రాము కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



చిట్యాలటౌన్ : చిట్యాల మండలంలోని ఎలికట్టే ఊరుమడ్ల గ్రామాలలో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి 12వ వర్ధంతి బుధవారం రాత్రి నిర్వహించారు. ప్రతీక్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి కొవ్వొత్తులు వెలిగించి శ్రద్ధాంజలి ఘటించారు కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, పాల సంఘం సొసైటీ అధ్యక్షుడు గుత్తా యాదగిరి రెడ్డి, నాగార్జున రెడ్డి, కొండ కింది వెంకట్ రెడ్డి, చెరుకు సైదులు, కోనేటి యాదగిరి, బొడ్డు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రేషన్‌కార్డులున్న మహిళలకు మాత్రమే ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



తెల్లరేషన్ కార్డుఉన్న మహిళలకే ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా రవాణా సౌకర్యంకల్పించాలని కోరుతూ ధర్మసమాజ్‌పార్టీ మండల కన్వీనర్ ఎర్ర శివకుమార్ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం బిపిఎల్ రేషన్ కార్డులు కలిగిన పేద మహిళలకు ,పురుషులకు మాత్రమే ఉచిత సదుపాయం కల్పించాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఆ పార్టీ నాయకులు రాసాలవినోద్ యాదవ్,జే.స్వామి, సిహెచ్.సాయికుమార్,సిహెచ్. నరేందర్,వై.శ్రీకాంత్,ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

ఒగ్గు కళాకారుల క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-బొమ్మలరామారం



మండలంలోని మార్యాల గ్రామంలో బుధవారం ఒగ్గు కళాకారులు నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షుడు కుకుట్ల రమేష్ మాట్లాడుతూ... ఒగ్గు కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని, ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబానికి అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కుకుట్ల రామస్వామి, ఉపాధ్యక్షులు బురకల కృష్ణ,చీర ఈదయ్య కుకుట్ల నగేష్,ర్యాకల శ్యామ్ కుమార్ బాబు,చీర బాలకృష్ణ,ఉలిపే రామస్వామి,చీరల ఆంజనేయులు,అశోక్, సుధాకర్,తదితర కళాకారులు పాల్గొన్నారు.

వేములకొండకు బస్సు పునరుద్ధరించాలని వినతి

నవతెలంగాణ- రామన్నపేట



రామన్నపేట నుండి లక్ష్మాపూరం మీదుగా వేములకొండ ఆర్టీసీ బస్సు సర్వీస్ ను పునరుద్ధరించాలని కోరుతూ నార్కట్ పల్లి డిపో మేనేజర్ వెంకటమ్మ, సూపరిండెంట్ నరసింహ లకు అయా గ్రామాల ప్రజాప్రతినిధులు బుధవారం వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్, నీర్నేముల, లక్ష్మాపురం గ్రామాల సర్పంచులు ముత్యాల సుజాత, ఉప్పు ప్రకాష్, శోభనాద్రిపురం వార్డు సభ్యులు ఎండి రషీద్, సంతోష్ రెడ్డి ఉన్నారు.

బీసీ హక్కుల పరిరక్షణ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా నర్సయ్య

నవతెలంగాణ - అడ్డగూడూరు



హైదరాబాదులో బీసీ భవన్ లో జరిగిన బీసీ (ఏ) 56 కులాల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నరహరి, ప్రధాన కార్యదర్శి నరసింహులు ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా అడ్డగూడూరు మండలం లక్ష్మీదేవి కాల్వ గ్రామానికి చెందిన అక్కెనపల్లి. నర్సయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీకులాల హక్కుల పరిరక్షణకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులకు, కార్యదర్శులకు, సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం కుమారస్వామి, దుబ్బాక రమేష్,నేరెళ్ల విజయకుమార్,మాడరాజు యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాల అధ్యాపకునికి డాక్టరేట్

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం



మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో భౌతిక శాస్త్రం అధ్యాపకునిగా పనిచేస్తున్న ఎం. నరసింహులు కు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ అందజేసింది. నరసింహులు పోటో అండ్ టెస్మిలుమినిస్ స్టడీస్ ఆఫ్ రేర్ ఎర్త్ డిఫ్ ఆల్కలైన్ ఎర్త్ ఆల్తో జర్మనేట్ పాస్ఫేర్స్ అనే అంశంపై ఉస్మానియా యూనివర్సిటీ భౌతిక శాస్త్ర విభాగం ప్రొఫెసర్ ఎం.శ్రీనివాస్ సారథ్యంలో పిహెచ్‌డి పూర్తి చేశారు. విజయవంతంగా పిహెచ్డిని పూర్తి చేసినందుకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ను ఇచ్చింది. తోటి అధ్యాపకులు డాక్టరేట్ పట్టా అందుకున్నందుకు ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆశీర్వాదం,అధ్యాపక బృందం బుధవారం శాలువా కప్పి సన్మానించారు.అభినందనలు తెలిపారు.

జైకేసారంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



చౌటుప్పల్ మండలం జై కేసారం గ్రామంలోని జిల్లా,మండల పరిషత్ పాఠశాలల విద్యార్థులకు బుధవారం దివిస్ కంపెనీ ఆధ్వర్యంలో డాక్టర్ జయంత్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జై కేసారం సర్పంచ్ కర్నూరి సైదులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కి ప్రభుత్వ పాఠశాల పిల్లలకు ఆర్థిక సహకారాన్ని అందిస్తున్న దివిస్ యజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.261 మంది పిల్లలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పాఠశాల విద్యార్థులకు బ్యాగులు,పాదరక్షలు 1లక్ష 83 వేల రూపాయలతో అందజేశారు.పాఠశాల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియో గించుకొని చదువులో రాణించాలని సర్పంచ్ సైదులు పేర్కొ న్నారు.ఈ కార్యక్రమంలో దివిస్ సిఎస్ఆర్ ఇన్చార్జ్ వల్లూరి వెంకటరాజు,సాయి కృష్ణ,ఖలీల్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

డీసీపీ సుధీర్ బాబును కలిసిన శ్రీనివాస్ నేత

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబును బుధవారం డీసీసీబీ మాజీ డైరెక్టర్ నేలపట్ల చేనేత సహకార సంఘం అధ్యక్షులు పిల్లలమర్రి శ్రీనివాస్ నేత కలిశారు. చేనేత శాలువాతో ఘనంగా సన్మానం చేశారు..ఈ కార్యక్రమంలో మెరుగు యతినందం ,తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు మృతి

నవతెలంగాణ -నకిరేకల్



మండలంలోని నోముల గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు యర్కలి వీరయ్య బుధవారం మధ్యాహ్నం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు, నకిరేకల్ పట్టణ కార్యదర్శి వంటేపాక వెంకటేశ్వర్లు, జోరా తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

దైద రవీందర్ ఆధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ-నకిరేకల్

తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల, సినిమాటోగ్రఫీ శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కుమారుడు కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి 12వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం అనాధ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు రియాజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీరోల్ ఉపేందర్ రెడ్డి, ఎండి యూసుఫ్, నిరంజన్, రాజశేఖర్, నక్షత్. సతీష్. మహేష్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-డిండి

మండల కేంద్రంలో యువత చేయూత ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన చింతపల్లి ప్రసాద్ కుటుంబానికి బుధవారం రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు బాధమోని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. డిండి మండల కేంద్రంలో మరణించిన వారి కుటుంబానికి కుల, మతాలు బేధాలు లేకుండా యువత చేయూత ఆర్గనైజేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఏటి కృష్ణ, బుశిపాక గోవర్ధన్, బుశిపాక బాలయ్య, పులిజాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
గురువారం డిసెంబర్ 21, 2023 www.navatelangana.com

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



నవతెలంగాణ- దేవరకొండ

జాతీయ ఉపాధి హామీ పథకం దేవరకొండ మండలం పడమటిపల్లి గ్రామ పంచాయతీకి మంజూరైన 10 లక్షల నిధులతో ఎస్సీ కాలనీలో నూతనంగా సిసి రోడ్ల నిర్మాణానికి ఎంపీపీ నల్లగాసు జాను యాదవ్, మాజీ ఎంపీపీ పల్లా నర్సింహారెడ్డి ప్రారంభించారు . అనంతరం వారిని గ్రామ సర్పంచ్ కిన్నెర యాదయ్య సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పల్లె పర్వతాలు, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి పల్లా రంగారెడ్డి,మాజీ సర్పంచ్ పాత్లవత్ ధర్మ, పల్లా భూపతి రెడ్డి, ముత్తని రవీందర్ రెడ్డి, వలమల్ల ఆంజనేయులు,కాటం గోవర్ధన్,పల్లె కృష్ణయ్య, పల్లె యాదయ్య, పల్లె లింగయ్య, పాత్లవత్ ధర్మ పల్లా ప్రవీణ్ రెడ్డి,దాసరి యాదయ్య పల్లె మధు, ప్రేమ్ కుమార్, కాంట్రాక్టర్ దస్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యుల ఆధ్వర్యంలో అన్నదానం



నవతెలంగాణ-నల్లగొండ టౌన్

కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి 12 వర్ధంతి సందర్భంగా శుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఆర్ఎంపీ డాక్టర్ శివలీల నల్లగొండ పట్టణంలోని గడియారం సెంటర్ దగ్గరలోని లతీఫ్ ఉల్లా ఖాద్రి దర్గా వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి 30 మంది నిరాశ్రయులకు భోజనాలు, పండ్లు పంపిణీ చేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ జయంతులు, వర్ధంతుల సందర్భంగా నిరుపేదలకు, విద్యార్థులకు అన్నదానాలు, దుప్పట్లు, పుస్తకాలు సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలో శుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఆర్ఎంపీ డాక్టర్ గాద నరసింహ, సమాచార హక్కు సంరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బండిమీద అంజయ్య, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం గుర్రంపుడ్ మండల అధ్యక్షులు కృష్ణమాచారి, ఫౌండేషన్ సభ్యులు ఆర్ఎంపీ డాక్టర్ ప్రభుదాసు, అరుణ పాల్గొన్నారు.

కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి వర్ధంతి

- మంత్రి నివాసం, ప్రతీక్ రెడ్డి మెమోరియల్ కళాశాలలో ఘనంగా నివాళులు
- వెల్లువలా తరలివచ్చి రక్తదానం చేసిన పార్టీ శ్రేణులు, అభిమానులు
- కళాశాలలో కాన్ఫరెన్స్ హాల్ ప్రారంభం
- విద్యార్థులకు నోటు పుస్తకాలు, పారిశుద్ధ్య సిబ్బందికి దుస్తులు పంపిణీ
- మరియమాత చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు
- అనాథాశ్రమాలలో అన్నదాన కార్యక్రమాలు
- పలు కార్యక్రమాలలో పాల్గొన్న మంత్రి అల్లుడు ప్రణవ్ రెడ్డి





నవతెలంగాణ-నల్గొండ టౌన్

రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తనయుడు ప్రతీక్ రెడ్డి 12వ వర్ధంతిని బుధవారం నల్గొండ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మంత్రి నివాసం తో పాటు కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రక్తదానం నిర్వహించారు. కళాశాలలో నూతనంగా నిర్మించిన కాన్ఫరెన్స్ హాల్ ను ఎంజియూ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ గోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు, పోటీ పరీక్షలకు సంబంధించి మెటీరియల్ ప్రతి ఫౌండేషన్ చైర్మన్ గోన రెడ్డి ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేశారు.

కళాశాలలో నిర్వహించిన ఉచిత రక్తదాన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు వెల్లువలా తరలివచ్చారు. నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డితో పాటు పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు రక్తదానం చేశారు. జిల్లా కేంద్ర ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మరియమాత చర్చిలో ప్రతీక్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనాథాశ్రమాలలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.

ప్రతీక్ రెడ్డి వర్ధంతి సందర్భంగా నిర్వహించిన పలు కార్యక్రమాలలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అల్లుడు ప్రణవ్ రెడ్డి, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, ప్రతి ఫౌండేషన్ చైర్మన్ ఎం.వి. గోన రెడ్డి, నల్గొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, ఎంపీపీ మనిమద్ది సుమన్, తిప్పర్తి జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మధుసూదన్ ,రెడ్డి రాజేందర్ రెడ్డి, తిప్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జూకూరి రమేష్, కనగల్ మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ గోలి అమరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు డాక్టర్ ఏ సి హెచ్ పుల్లారావు, డాక్టర్ ఎన్సీ రాములు, కౌన్సిలర్లు జూలకంటి శ్రీనివాస్, కరుణాకర్ రెడ్డి, ఇంతియాజ్, సమీర్, బొజ్జ శంకర్, బాబా, బోగరి ఆనంద్, బాబా, బుర్రి రజిత యాదయ్య, ఇబ్రహీం, నవీన్ కుమార్, గడిగ హిమబిందు శ్రీనివాస్, ఖయ్యూం బేగ్, చిన్నాల అలివేలు జానయ్య, కాంగ్రెస్ నాయకులు ఇంతియాజ్ హుస్సేన్, మందడి శ్రీనివాస్ రెడ్డి, ఇంతియాజ్, కంచి మధుసూదన్, బాబా, ఇటికాల శ్రీనివాస్, వంగాల అనిల్ రెడ్డి, దుబ్బ అశోక్ సుందర్, జూలకంటి సైదిరెడ్డి, పిల్లి రమేష్ యాదవ్ ,సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సమాచారహక్కు వికాస సమితితో చట్టాలపై అవగాహన



నవతెలంగాణ-పెద్దవూర

సమాచారహక్కు వికాస సమితిలో సభ్యులుగా చేరి అనేక చట్టాలపై అవగాహన పొందవచ్చని సమాచార హక్కు వికాస సమితి ఫౌండేషన్ అధ్యక్షులు యరమాద కృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం పెద్దవూర మండలంలో ఆయన మాట్లాడుతూ.. సమాచారహక్కు వికాస సమితి ద్వారా ఆర్టీఐ యాక్టు-2005 చట్టాలపై విడియోలు, మెసేజ్లు వాట్సాప్, యూట్యూబ్ ద్వారా చూస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి సలహాలు, పరిష్కార మార్గాలు తెలుసుకోవచ్చని, అయితే సభ్యత్వం తీసుకున్న వారికి మాత్రమే సమాచార వికాస సమితి నిర్వహించే అవగాహన సదస్సుల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని తెలిపారు. పౌరులకు అందించే సేవలు విధానంపై ప్రముఖులతో ఇంటర్వ్యూలు, శిక్షణలు మీటింగులు నిర్వహించుకోవచ్చని తెలిపారు. జనవరి 7వతేదిన హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి అవగాహన సదస్సు, శిక్షణకు 1000 మందికి అవకాశం కల్పించబడుతుందని అన్నారు. ఇప్పటికే 800 మంది సభ్యత్వం తీసుకొని చేరారాని, ఇంకా కేవలం 200 ల మందికి మాత్రమే ఈ శిక్షణలో పాల్గొనే అవకాశం ఉందని అన్నారు. రూ.200 చెల్లించి సభ్యత్వం తీసుకొని ఒకరోజు శిక్షణకు హాజరు కావాలని అన్నారు.

స్వచ్ఛభారత్‌పై అవగాహనా సదస్సు



నవతెలంగాణ-చిట్యాలటౌన్

స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత అంశంపై హైదరాబాద్ కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధనా సంస్థ జాయింట్ డైరెక్టర్ ఏనుగు అమరేందర్ రెడ్డి, శాస్త్రవేత్తలు డాక్టర్ బాసుదేబ్ సర్కార్, డాక్టర్ కేఏ గోపీనాథ్‌లు చిట్యాల పట్టణంలోని సెయింట్ మేరీస్ హైస్కూల్‌లోని విద్యార్థినీ, విద్యార్థులకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంట్లో ప్లాస్టిక్ కవర్లను వాడకుండా బట్ట సంచిని వాడే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు శాస్త్రవేత్తలు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం రామదుర్గారెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ గట్టు అలగ్జాండర్ రెడ్డి అరబిందో స్కూల్ ప్రిన్సిపాల్ మహమ్మద్ జమీరుద్దీన్ పాఠశాల డైరెక్టర్లు బొల్లా జానకిరామ్ రెడ్డి, సిల్వర్ యాదగిరి ఏనుగు యాదగిరి రెడ్డి ఏరుకొండ పద్మ, ఉపాధ్యాయులు నర్రాభిక్షం రెడ్డి, అలీముద్దీన్, హరికృష్ణ, లావణ్య, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

మెడిటేషన్‌తో విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు



నవతెలంగాణ-పెద్దవూర

మెడిటేషన్ చేయడం ద్వారా 10వ తరగతి విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని ఆశ్రమ పాఠశాల వార్డెన్ బాలకృష్ణ, ప్రిన్సిపాల్ బాలాజీ నాయక్‌లు అన్నారు. మంగళవారం స్థానిక ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు మెడిటేషన్‌పై అవగాహన కల్పించి మాట్లాడారు. విద్యార్థులు బాగా చదువుకొంటే ఉన్నత రంగాల్లో కూడా అంతే స్ట్రాంగ్ తో ముందుకు పోవచ్చునన్నారు. అందుకే ప్రతి విద్యార్థి తరగతి గదిలో టీచర్ చెప్పే ప్రతి మాటను వినాలన్నారు. 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు పబ్లిక్ పరీక్ష దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రతి విద్యార్థికి 10 పాయింట్స్ సాధించాలని పట్టుదల, కృషి ఉందండం సహజం అని అన్నారు. తరగతి గదిలో విద్యార్థులు పాఠ్య పుస్తకాలతో కుస్తీ పడుతుంటారన్నారు. కానీ పరీక్ష సమయానికి అనుకొన్న మార్కులు రాలేదని బాధకూడా పడుతుంటారన్నారు. 10వ తరగతిలోకి అడుగుపెట్టినప్పటి నుండే ముందు చెడు అలవాట్లు మానుకోవాలన్నారు. ఎందుకంటే 10 వతరగతి అనేది పునాది లాంటిది, పునాది ఎంత గట్టిగా వేసుకొంటే దానిపై ఎన్ని భవనాలు అయిన కట్టుకోవచ్చని తెలిపారు. అందుకే ప్రతి విద్యార్థి తరగతి గదిలో టీచర్ చెప్పే ప్రతి మాటను వినాలన్నారు. వారు చెప్పే సూచనలను పాటించాలన్నారు. టీచర్ చెప్పే టాపిక్ ను ఎప్పటికప్పుడు రీహార్సిల్ చేసుకోవాలన్నారు. అన్ని సబ్జెక్టుల్లో పట్టు పెంచుకోవాలన్నారు. టీచర్ చెప్పే ప్రశ్నలను అర్థం చేసుకోని ప్రశ్నకు తగ్గట్టు జవాబు రాయడం నేర్చుకోవాలి. విద్యార్థులు ఇలాంటి ట్రిప్స్ పాటించినప్పుడే మీరు అనుకొన్న మార్కులు సాధించడానికి వీలవుతుందన్నారు. ఆధిశగా విద్యార్థులు ముందుకు సాగాలని తెలిపారు.

పంచాయతీ కార్యదర్శి అవినీతిపై విచారణ జరపాలి



నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మండలంలోని అవంతీపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి మదన్‌మోహన్ పాల్పడిన అవినీతిపై విచారణ చేపట్టాలని 9వ వార్డు మెంబర్ చల్లా ధర్మవతి డీపీవో ప్రతాప్‌నాయక్‌కు వినతిపత్రం అందచేశారు. బుధవారం అవంతీపురం గ్రామపంచాయతీలో రికార్డుల ఇన్‌స్పెక్షన్‌కు వచ్చిన డీపీవోను ఆయన కలిసి సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా వార్డు మెంబర్ మాట్లాడుతూ సదరు పంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీ ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూమిని తన అధికారాన్ని అడ్డుపెట్టుకోని జేసీబీతో 400 గజాల స్థలాన్ని చదును చేసి తన బంధువుల పేరుతో రివిజన్ రికార్డులో నమోదు చేసి ధృవీకరణ ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని అన్నారు. తన బంధువుల పేరుతో రిజిస్ట్రేషన్ చేసిన భూమిని గత కొద్ది రోజుల క్రితం సుమారు రూ.14లక్షలకు అమ్మడం జరిగిందన్నారు. ఇట్టి అవినీతిపై కలెక్టర్‌కు సైతం ఫిర్యాదు చేస్తామన్నారు. అదేవిధంగా తమ నాలుగు నెలల జీతాన్ని పంచాయతీ కార్యదర్శి తన ఆకౌంట్‌లో వేసుకోని తమకు జీతం ఇవ్వకుండా ఇబ్బందికి గురి చేశారని పంచాయతీ సిబ్బంది ఆరోపించారు. అవినీతి, అక్రమాలకు పాల్పడిన పంచాయతీ కార్యదర్శి పులి మదన్‌మోహన్‌పై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్టరిత్యా చర్యలు తీసుకోని ప్రభుత్వ ఆస్తిని, ప్రజాధనాన్ని అతని నుంచి రికవరి చేయాలని కోరారు.

ధాన్యం నిల్వతో రైతుకు లాభం



నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

గుర్తింపు పొందిన సహకార సంఘం గోదాముల్లో, మార్కెట్ గోదాముల్లో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర వచ్చేవరకు నిల్వచేసి అమ్ముకోని రైతులు లాభం పొందవచ్చని ఐసీఎం రాజేంద్రనగర్ హైద్రాబాద్ సంస్థ ప్రోగ్రాం అధికారి శ్యామ్‌కుమార్ అన్నారు. బుధవారం మిర్యాలగూడలో రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు గోదాముల్లో ఏ విధంగా నిల్వ చేసుకోవాలి, దాని వల్ల కలిగే లాభాలను రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బంటు శ్రీనివాస్, శ్రీను, రాంబాబు, పత్తిపాటి వెంకటేశ్వర్లు, నాగరాజు, వెంకట్‌రెడ్డి, సైదులు, యాదగిరి, రైతులు తదితరులు

సీపీఐ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి



నవతెలంగాణ- దేవరకొండ

డిసెంబర్ 26న సీపీఐ వ్యవస్థాపక దినోత్సవాన్ని అన్ని గ్రామాల్లో ఎర్రజెండాలు ఎగరవేసి ఘనంగా నిర్వహించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక పల్లా పర్వత్ రెడ్డి భవన్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సీపీఐ నియోజకవర్గ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామవత్ అంజయ నాయక్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, తుం బుచ్చిరెడ్డి, ఎండి మైనోద్దీన్, పోలె వెంకటయ్య, యసాని పాండురంగ రెడ్డి, కుంభం జయరాములు, నూనె రామస్వామి, గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి, వలమల్ల ఆంజనేయులు, బొమ్మ అచ్చయ్య, జూలూరి వెంకట్రాములు, నూనె వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



67వ జోనల్‌స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-దేవరకొండ

67వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ జిల్లా జోనల్ స్థాయి కబడ్డీ పోటీలు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో బుధవారం పిఎసిఎస్ చైర్మన్ జాల నరసింహారెడ్డి, దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్‌విటి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గం క్రీడాకారుల కోసం తాను అండగా ఉంటానని, వారికి కావాల్సిన సదుపాయాలు సమకూరుస్తానన్నారు. క్రీడాస్థలాల కోసం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానన్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన, కబడ్డీ క్రీడలను ప్రారంభించి, క్రీడాకారులను పరిచయం చేసుకొని అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చందంపేట, కొండమల్లేపల్లి ఎంపీపీలు పార్వతి చందు నాయక్, దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి వాదేవారావు, ఎంఈఓ లు మాతృనాయక్, సామ్య నాయక్, జిల్లా పిఈటి అసోసియేషన్ అధ్యక్షుడు జే చంద్రయ్య, హెచ్ఎం,టి. మంజుల, సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు నారాయణరెడ్డి, దూదిపాల శ్రీధర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్ యాదవ్, సత్యం, క్రాంతి, నారాయణ సింగ్, పీఈటీలు లెనిన్, అలీమ్, నరసింహారెడ్డి, ఇద్దయా, మురళి, శ్రీను , నాగేశ్వర రావు,రంగ నాయక్, సౌజన్య ,జయ, వేదవతి, రెహానా, శోబావని,రజిత,మాధవి, డాన్స్ మాస్టర్ జగన్, మూడు జిల్లాల వ్యాయామ ఉపాధ్యాయులు,7 విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

చామల కిరణ్ కుమార్‌కు ఎంపీ టికెట్ ఇవ్వాలి



నవతెలంగాణ-శాలిగౌరారం

అనునిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజలకు ఏ సమస్య వచ్చినా నేనున్నాను అంటూ ధైర్యాన్ని ఇచ్చే టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి భువనగిరి ఎంపీ టికెట్ ఇవ్వాలని కాంగ్రెస్ నల్లగొండ జిల్లా కార్యదర్శి గుని వెంకటయ్య అన్నారు. బుధవారం మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికలో కాంగ్రెస్ గెలుపునకు చామల కిరణ్ కుమార్‌రెడ్డి అహర్నిశలు పనిచేశారన్నారు. అతనికి ఎంపీ టికెట్ ఇస్తే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు గుత్త రవీందర్ రెడ్డి,ఎన్ఎస్‌యూక్మి మండల అధ్యక్షులు లోడంగి మహేష్, యూత్ మండల నాయకులు ముత్తినేని రాజు, ఆకారం ఐదవ వార్డు మెంబర్ తాటి పెళ్లి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ప్రయాణం పేద మహిళలకే కల్పించాలి

- పథకాన్ని సవరించాలంటూ ఎమ్మార్వోకు వినతి



నవతెలంగాణ-చండూరు

మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం తెల్ల రేషన్ కార్డు ఉన్న పేద మహిళలకు మాత్రమే కల్పించాలని, ఈ ఉచిత ప్రయాణాన్ని సవరించాలంటూ ఎమ్మార్వో రవీందర్ రెడ్డికి ధర్మ సమాజ్ పార్టీ మండల కమిటీ అధ్వర్యంలో బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కన్వీనర్ లింగయన్ మాట్లాడుతూ డిసెంబర్ 9న తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని ప్రారంభించారు, కానీ ఈ ఉచిత ప్రయాణంలో చాలా అనర్థాలు, నష్టాలు ఉన్నాయన్నారు. నెలకు లక్ష రూపాయలు సంపాదించే మహిళా ఉద్యోగస్తులకు ఉచిత ప్రయాణాన్ని వర్తింపచేయకూడదన్నారు. ఈ పథకం ద్వారా ఆటో కార్మికులకు తీవ్ర నష్టానికి గురవుతున్నారని వారికి ఈ నష్టాన్ని భరించడానికి ఆటో నడిపే కార్మికుడికి నెలకు రూ.3,000 చొప్పున ఆర్థిక సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ లింగయన్ కోకన్వీనర్ శంకర్ మండల కమిటీ సభ్యులు రాజేష్, సుమన్, శంకర్ పాల్గొన్నారు.

హరీశ్‌రావుకు మేనమామ సాలు వచ్చింది

- అబద్ధాలను నిజంవలె మాట్లాడడంలో హరీష్ నెంబర్ వన్
- హరీష్ రావును తండ్రి కొడుకులు వాడుకుంటారే తప్ప అవకాశాలు ఇవ్వరు
- అసెంబ్లీలో హరీష్ రావుకు రాజగోపాల్ రెడ్డి రిటర్న్ గిఫ్ట్



నవతెలంగాణ-మునుగోడు

అబద్దాలను నిజం లాగా చెప్పి మాట్లాడడంలో హరీష్ రావుకు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మేనమామ సాలు వచ్చిందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు . నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటిసారిగా సాగుతున్న అసెంబ్లీ సమావేశంలో రాజగోపాల్ రెడ్డి ని నువ్వు ఎంత లేసిన నీకు మంత్రి పదవి రాదు అని హరీష్ అనడంతో బుధవారం అసెంబ్లీ సమావేశంలో రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ హరీష్ రావుకు మాట్లాడమని గంటసేపు సమయం ఇచ్చిన తృప్తిగా లేరని అన్నారు. అబద్దాలను నిజం చేసి మాట్లాడడంలో హరీష్ రావు నెంబర్ వన్ అని హేదేవ చేశారు . మాజీ మంత్రి హరీష్ ను నువ్వు ఎన్నేళ్లు కష్టపడినా.. కెసిఆర్ తరువాత కేటీఆర్ కు అవకాశం వస్తది తప్పితే నిన్ను తండ్రి కొడుకులు వాడుకుంటారు తప్ప హరీష్ రావు నీకు అవకాశం ఏవి ఇవ్వరు అంటూ రాజగోపాల్ రెడ్డి రిటర్న్ గిఫ్ట్ ఇచ్చారు.

ఖాతాదారుల నగదు మాయం



నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్‌లోని ఫైలాన్ కాలనీలో ఉన్న సబ్ పోస్ట్ ఆఫీస్‌లో ఖాతాదారుల ఖాతాల్లో నగదు మాయం అయినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అక్కడ సబ్ పోస్ట్ మాస్టర్‌గా పని చేస్తున్న రామకృష్ణ అనే వ్యక్తి అక్కడి ఖాతాదారుల ఖాతాల్లో నగదును పక్క దారి పట్టించినట్లు ఆరోపణలు ఉన్న నేపథ్యంలో బుధవారం విషయం తెలుసుకున్న ఖాతాదారులు ఒక్కొక్కరు తమ ఖాతాలను చెక్ చేసుకోవడంతో వారి ఖాతాలో ఉన్న నగదు మాయమైనట్లు గుర్తించారు. దాదాపు 20 లక్షల రూపాయలు దారి మళ్లించినట్టు తెలుస్తుంది. అయితే ఈ విషయంపై అధికారులకు తెలిసి అతన్ని అక్కడ విధుల నుంచి తొలగించి ఈ నెల 16 తేదీ నుండి అతని స్థానంలో వేరొకరిని విధుల్లోకి తీసుకొచ్చారు. విషయం బయటికి పొక్కడంతో ఖాతాదారులు పోస్ట్ ఆఫీస్ వద్ద ఆందోళన చేపట్టారు. అతనిపై గతంలో ఫిర్యాదు చేసిన ఉన్నతాధికారులు పట్టించుకోలేదని ఖాతాదారులు ఆరోపిస్తున్నారు. మా నగదును మాయం చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించి మా నగదు మాకు ఇప్పించాలని ఖాతాదారులు కోరుతున్నారు. నగదు మాయమైన విషయం తెలుసుకున్న పోస్ట్ ఆఫీస్ అధికారులు చర్యలు చేపట్టారు.

'పరిశ్రమ విస్తరణకు అనుమతి ఇవ్వొద్దు'



నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండల పరిధిలోని ఎంపిఎల్ స్టీల్ ఇండస్ట్రీ పరిశ్రమ విస్తరణకు అనుమతి ఇవ్వవద్దంటూ మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) నాయకులు దేశ బోయిన నరసింహ బుధవారం డిప్యూటీ తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. 2006లో 32 ఎకరాల్లో ఏర్పాటు చేసిన ఈ కంపెనీ వల్ల సమీప గ్రామాలైన పిట్టంపల్లి, బొంగోని చెరువు, పేరేపల్లి, వెలిమినేడు గ్రామాల ప్రజలు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కంపెనీ నుండి వెలువడే నల్లటి బూడిద వల్ల ప్రాణ, ఆస్తి, పంట నష్టం జరుగుతుందని వినతిపత్రంలో పేర్కొన్నారు.

బీఆర్ఎస్‌కు కౌన్సిలర్ బెల్లిసత్తయ్య రాజీనామా



నవతెలంగాణ-చిట్యాల టౌన్

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ వార్డుకు చెందిన కౌన్సిలర్ బెల్లి సత్తయ్య బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తాను వార్డు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. తన మిత్రులు, శ్రేయోభిలాషులు, వార్డు ప్రజలతో చర్చించిన తర్వాతనే తన భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని తెలిపారు.

వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ



నవతెలంగాణ-శాలిగౌరారం

చేయూతనిద్దాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం నకిరేకల్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ నిర్వహించారు. శాలిగౌరారం మండల పరిధిలోని మనిమద్దె గ్రామానికి చెందిన కారుపార్టీ శ్రవణ్ శిరీషల కూతురు రియాన్సిక పుట్టినరోజు సందర్భంగా పండ్లు పంపిణీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేయూతనిద్దాం ఫౌండేషన్ చైర్మన్ కారుపాటి అంబేద్కర్, ఎగ్జిక్యూటివ్ నెంబర్ వరికుప్పల అజయ్, తెలంగాణ ఉద్యమకారుడు వేముల గోపీనాథ్, ఫౌండేషన్ మెంబర్ మందుల అజయ్ కుమార్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మందుల సామేలుకు సన్మానం

నవతెలంగాణ-తిరుమలగిరి

తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలును మంగళవారం వారి స్వగ్రామమైన ధర్మారంలోని నివాసంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు కందుకూరు అంబేద్కర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి సతీష్, జిల్లా కార్యదర్శి గణేష్ ముదిరాజ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గద్దల అనుదీప్, బైరబోయిన నరేష్, కిస్టునాయక్, నరేందర్, బద్రి తదితరులు పాల్గొన్నారు.



బ్యాడ్మింటన్ క్రీడాకారులకు బహుమతుల ప్రదానం

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ఈనెల 18, 19, 20 తేదీల్లో నిర్వహించిన 67వ రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో గెలుపొందిన క్రీడాకారులకు మిర్యాలగూడ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు బుధవారం బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా ఎస్‌జీఎఫ్ జిల్లా సెక్రటరీ వాసుదేవరావు మాట్లాడుతూ గ్రూప్ ఈవెంట్‌లో బాలికల విభాగంలో నల్లగొండ జిల్లా జట్టు బంగారు పతకం సాధించడం జరిగిందని, బాలుర విభాగంలో ఇండివిజువల్ ఈవెంట్‌లో వి.శశాంక్ బంగారు పతకం, నేషనల్స్‌కు బాలికల విభాగంలో జి.చందన, పి.వెంకటసాయి వైష్ణవిలు సెలక్ట్ అయినట్టు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు టి.ప్రశాంత్, ఎంబీఏ గౌరవ అధ్యక్షుడు జి.అంజయ్య, అధ్యక్షుడు నవీన్, జిల్లా కోచ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



తాగునీరు, లైటింగ్, పారిశుధ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి

- పెండింగ్ పనులు సత్వరమే పూర్తి చేయాలి
- విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తప్పవు
- కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో తాగునీరు, లైటింగ్, పారిశుధ్య పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత ఇంజనీర్లను ఆదేశించారు. బుధవారం ఐడీఓసీలో పనుల పురోగతి, నిధుల లభ్యత , పెండింగ్ పనులపై మున్సిపల్ కమిషనర్లు సంబంధిత ఇంజనీర్లతో నిర్వహించిన సమావేశంలో ఆదనపు కలెక్టర్ ప్రియాంకతో కలిసి మాట్లాడారు. మున్సిపాలిటీలలో జంక్షన్‌లలో లైటింగ్ ఏర్పాటుకు ముందస్తు అనుమతులు తీసుకోవాలని సూచిస్తూ 80 శాతం వరకు పనులు పూర్తి అయిన వాటికి సత్వరమే పూర్తి చేయాలని మున్సిపాలిటీలలో మెరుగైన సౌలతులు కల్పించాలని సూచించారు. పట్టణాల్లో వివిధ నిర్మాణ దశలో ఉన్న సమీకృత వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ల నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల విషయంలో ఎక్కడకూడా రాజీ పడవద్దని చేపట్టిన పనులకు ప్రత్యేక తనిఖీలు ఉంటాయని, ఎల్.ఆర్.ఎస్ నిధులను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. పారిశుధ్య విషయంలో అశ్రద్ధ వహించిన, తాగునీటి సరఫరాలో అవాంతరం ఏర్పడిన, విధుల పట్ల నిర్లక్ష్యంగా వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకున్న బడతాయని తెలిపారు. కేటాయించిన నిధులతో అనుమతులు తీసుకొని వివిధ దశల్లో ఉన్న రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులను సత్వర చేపట్టాలని సూచించారు. ఇచ్చిన పనులు ఇప్పటివరకు సరైన రీతిలో పూర్తిచేయని ఏజెన్సీలను బ్లాక్ లిస్ట్‌లో పెట్టి నిబంధనల మేరకు కొత్త



ఏజెన్సీలకు అప్పగించాలని సూచించారు. అన్ని మున్సిపాలిటీలలో ఫాగింగ్, పారిశుధ్య పనులు నిరంతరం జరగాలని అలాగే మున్సిపాలిటీలలో కలసిన గ్రామాలలో పనుల పురోగతిపై పలు సూచనలు, సలహాలు చేశారు.తదుపరి ఆదనపు కలెక్టర్ తో కలసి మున్సిపాలిటీలకు కేటాయించిన ఎస్‌డీఎఫ్, టీయూఎఫ్ఐడీసీ పద్దులలో ద్వారా వచ్చిన నిధులు చేపట్టిన పనులు, పెండింగ్ పనులపై మున్సిపాలిటీల వారీగా సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ కార్యక్రమంలో సీపీఓ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్లు సూర్యాపేట రామానుజులరెడ్డి, కోదాడ వెంకటేశ్వరనాయక్, తిరుమలగిరి దండు శ్రీనివాస్,హుజూర్‌నగర్ శ్రీనివాస్‌రెడ్డి, నెరేడుచర్ల వెంకటేశ్వర్లు, సంబంధిత ఇంజనీర్లు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు మృతి

నవతెలంగాణ-శాలిగౌరారం

మండల పరిధిలోని చిత్తలూరు గ్రామంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు కామ్రేడ్ ఎర్ర దేవయ్య బుధవారం మృతి చెందారు. అతనికి ఒక కుమారుడు నలుగురు కుమార్తెలు ఉన్నారు. తండ్రీ కొడుకులు ఎర్ర దేవయ్య, మోహన్(మాజీ సర్పంచ్)లు గ్రామంలో పార్టీ ఎదుగుదలకు ఎంతో కృషి చేశారని పలువురు కొనియాడారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉపాధ్యాయుల హక్కుల కొరకు తనదైన శైలిలో పోరాటం చేసినారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి గుడిపల్లి రామ్ రెడ్డి, సోమయ్య సింగిల్ విండో డైరెక్టర్ గిరిగాను వెంకన్న,సంఘపు నర్సిరెడ్డి, సిపిఎం మండల కమిటీ నాయకులు రమేష్, మాజీ ఎంపిటిసి శంకర్ రెడ్డి, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు దాసరి దేవత చిత్రం, సీనియర్ నాయకులు ఎర్ర సాంబయ్య, మాజీ ఎంపిటిసి సుంకర వీరయ్య, అల్లే రాములు, తదితరులు పాల్గొని నివాళులర్పించడం జరిగింది.



బ్యాడ్మింటన్‌లో మిర్యాలగూడ ఘన విజయం

నవతెలంగాణ-మిర్యాలగూడ

67వ బ్యాట్మెంటన్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ గ్రూప్ ఈవెంట్ లో 14 సంవత్సరంల బాలికల విభాగంలో నల్గొండ జిల్లా క్రీడాకారులు స్వర్ణ పతకం కైవసం చేసుకున్నారు. అదేవిధంగా బాలుర విభాగంలో రజత పథకం సాధించారు. హైదరాబాదులో జరిగిన అండర్ 17 విభాగం లో నల్గొండ బాలుర జట్టు రజత పథకాన్ని సాధించారు. అండర్ 14 సింగిల్స్ ఈవెంట్ లో వి.శశాంక్ బంగారు పతకాన్ని, బాలికల విభాగంలో జి.చందన, వైష్ణవి లు వరుసగా రజత, కాంస్య పతకాలు సాధించారు. గ్రూప్, సింగిల్స్ ఈవెంట్‌లో విజయం సాధించిన అందరూ మిర్యాలగూడ కి చెందినవారు కావడం మిర్యాలగూడ పట్టణానికే గర్వకారణం. వారిని ఈ స్థాయికి తీసుకురావటం లో విశిష్ట కృషి చేసిన శిక్షకులు రామకృష్ణ, అజయ్, జయశ్రీ లను అభినదించారు.ఇందులో 15 మంది క్రీడాకారులు మెరిట్ సర్టిఫికెట్లు పొందారు.

ఎమ్మెల్యే మందుల సామేలుకు భద్రత పెంచాలి

నవతెలంగాణ-శాలిగౌరారం

కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల సామేలుకు భద్రత పెంచాలని, అతనికి ఎలాంటి హాని జరిగినా దానికి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్, ఆయన అనుచరులే బాధ్యత వహించాలని టీపీసీసీ నాయకులు వేముల గోపినాథ్ అన్నారు. బుధవారం తిరుమలగిరి మండలంలో ఆయన మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ అహంపూరిత వ్యాఖ్యలను ఇకనైనా మానుకోవాలని, రేవంత్ రెడ్డిపై గాదరి చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంగా ప్రజలు ఎన్నుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మీద గాదరి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించకుండా మధ్యంతర ఎలక్షన్లు వస్తాయని, మళ్లీ నేనే ఎమ్మెల్యే అని మాట్లాడడం ఆయన నియంతృత్వానికి నిదర్శనమన్నారు. ఇది తుంగతుర్తి ప్రజల తీర్పును అవమానించడమేనని మధ్యంత్ర ఎలక్షన్లు వస్తాయి అని మాట్లాడడం వెనుక మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ కుట్రలేందో బహిర్గతం కావాలన్నారు. ఎమ్మెల్యే మందుల సామేలుకు ఎలాంటి హాని జరిగినా మాజీ ఎమ్మెల్యే ఆయన అనుచరులు బాధ్యత వహించాలన్నారు.



యువత మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

యువత మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు బానిస కాకుండా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు.బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డెతో కలిసి నార్కోటిక్ నిరోధక కోఆర్డినేషన్ కమిటీ జాయింట్ యాక్షన్ ప్లాన్‌పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ యువత చెడు మార్గాలలో వెళ్లకుండా జిల్లా స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. డ్రగ్స్ నివారణకు జిల్లా స్థాయి డివిజన్ మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. ఇతర రాష్ట్రాల నుండి డ్రగ్స్ అక్రమంగా తరలిరాకుండా జిల్లా సరిహద్దులలో గట్టి నిఘ ఏర్పాటు చేయాలని పోలీస్, ఎక్సైజ్ అటవీశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి అరికట్టాలన్నారు. గ్రామాలలో మండలాలలో కళాజాతాలను నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా, డివిజన్ స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో ఎక్కడ కూడా గాంజా సాగు కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని డీఎఫ్ఓ సతీష్‌కుమార్‌కు తెలిపారు. కళాశాలలో అధ్యాపకులు కమిటీలుగా ఏర్పాటు చేసుకొని అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని విద్యాశాఖ అధికారి అశోక్, ఇంటర్మీడియట్ అధికారి కృష్ణయ్యలను ఆదేశించారు.ఇకనుండి జిల్లా స్థాయిలో జరిగే ఏ సమావేశంలోనైనా ముందుగా పది నిమిషాలు మాదకద్రవ్యాల నివారణపై చర్చ జరగాలన్నారు. జిల్లా స్థాయిలో యువతతో అవగాహన ర్యాలీ పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని డిడబ్ల్యుఓ జ్యోతి పద్మకు ఆదేశించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మన జిల్లా గంజాయి పండించే పరిస్థితి లేదని, అయినప్పటికీ వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో దృష్టి పెట్టాలన్నారు. అంతరాష్ట్ర సరిహద్దు అధికారులతో ఎప్పటికప్పుడు ఇంటలిజెన్స్‌ను తీసుకుని సమన్వయంతో పని చేయాలన్నారు. ఆంధ్రా ప్రాంతం నుండి ఎక్కువగా సరఫరా అవుతున్న సమాచారం ఉన్నందున సమన్వయంతో పని చేసి డ్రగ్స్, నార్కోటిక్ పదార్థ రహిత సమాజం నిర్మాణం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపర్డెంట్ అనిత, డీఎస్పీ రాములు, డీఎంహెచ్ఓ కోటాచలం, డీపీఓ యాదయ్య, జిల్లా వ్యవసాయ అధికారి రామారావు నాయక్ ,డ్రగ్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్, ఆర్డీవోలు జగదీశ్‌రెడ్డి, సూర్యనారాయణ, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

చిట్యాల వాసికి లండన్ విశ్వవిద్యాలయంలో సీటు

నవతెలంగాణ-చిట్యాల టౌన్

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన లండన్ విశ్వవిద్యాలయంలో స్కూల్ ఆఫ్ ఎకనామిక్ అండ్ పొలిటికల్ సైన్స్ విభాగంలోని సోషల్ పబ్లిక్ పాలసీలో మండలానికి చెందిన జనగాం కళ్యాణ్ గౌడ్ ఎమ్మెస్సీ సీటు సంపాదించాడు. ఇతను చిట్యాల మండలంలోని తాళ్ల వెల్లంల సర్పంచ్ జనగాం రవీందర్ కుమారుడు. ఈ విశ్వవిద్యాలయంలో గతంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, భారత రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ ఉరిజిత్ పటేల్, నోబుల్ బహుమతి గ్రహీత అమర్త్యసేన్‌లు చదివారు. తెలంగాణ రాష్ట్రానికి వన్నెతెచ్చిన కళ్యాణ్‌ను గ్రామ ప్రజలు పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.



రబీ సీజన్‌లో ఎస్సారెస్పీ కాల్వలకు నీటిని విడుదల చేయాలి

నవతెలంగాణ-నూతనకల్

రబీ సీజన్‌లో రైతాంగానికి ఎస్సారెస్పీ కాలువల ద్వారా ప్రభుత్వం నీటిని విడుదల చేసి ఆదుకోవాలని సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గునుగంటి సత్యనారాయణ విజ్ఞానకేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం నీటిని విడుదల చేసి చెరువులు కుంటలు నింపాలని కాలువలకు ఎలాంటి గండ్లు పడకుండా సిమెంట్ లైనింగ్ చేయాలని కోరారు.రబీ సీజన్ మొదలవడంతో రైతులు పంట సహాయం కోసం ఎదురుచూస్తున్నారన్నారు.ప్రభుత్వం స్పందించి రైతుబంధును రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గంట నాగయ్య, బొడ్డు శంకర్,కునుకుంట్ల శంకర్,పెద్దింటి రంగారెడ్డి,పాలెబోయిన కిరణ్‌కుమార్, బొల్లే వెంకన్న,సంజీవరెడ్డి,ఎర్ర ఉమేష్,బయ్య లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ కృషి

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని కాంగ్రెస్ జిల్లానాయకుడు దొనకొండ రమేశ్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని చౌరస్తాలో కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి 12 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణులు పూలమాలలేసి నివాళులర్పించారు. వేసి అనంతరం ప్రభుత్వ హాస్పిటల్‌తో పాటు కసూర్బా పాఠశాలలో విద్యార్థులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసి మాట్లాడారు. కసూర్బాపాఠశాలలో విద్యార్థులు మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్నానని, ఈ విషయాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.ముఖ్యంగా పాఠశాలలో తరగతిగదులకు తలుపులు,కిటికీలు శిథిలావస్థకు చేరుకొని అధ్వానంగా ఉన్నాయని తెలిపారు.మరోపక్క విద్యార్థులకు దుప్పట్లు,బెడ్ షీట్లు లేక చలికి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.వారం రోజుల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తానని తెలిపారు.గతంలో మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ప్రతిక్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా 300 పైగా సైకిళ్ల తోపాటు విద్యార్థులు తాగడానికి వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.మండలంలో ఫౌండేషన్ ద్వారా పేదవారికి సహాయం అందించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నకిరేకంటి విజయ్,నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, అక్కినపల్లిరాములు, కటకం వెంకటేశ్వర్లు. వగలగాని లింగయ్య,బత్తుల జలంధర్,చెర్విరాల రాములు, కాసర్ల రాములు పాల్గొన్నారు.



క్రిస్మస్ వేడుకలకు పగడ్బందీ ఏర్పాట్లు

నవతెలంగాణ-చండూరు

ఈనెల 25న జరిగే క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాటను పగటిబందిగా చేయాలని ఆర్డీఓ దామోదర్ రావు తెలిపారు. బుధవారం ఆర్డీఓ కార్యాలయంలో నియోజవర్గ తాసిల్దారుల సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు ప్రభుత్వం అందించే బట్టల పంపిణీ, క్రిస్మస్ విందు, ఏర్పాట్లపై మాట్లాడారు . క్రిస్టియన్ మత పెద్దల సమన్వయంతో క్రిస్టియన్ పేదలకు సంబంధించిన లబ్ధిదారుల లిస్టును తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారులు రవీందర్ రెడ్డి, లావణ్య పాల్గొన్నారు.



కల్తీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవు

- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో నాసిరకం, కల్తీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు.బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలోని పాలకీడు మండలం దొండపాడు రైతులు 1,321ఎకరాలలో నకిలీ మిర్చి విత్తనాలను నాటి మోస పోయామని పిర్యాదు చేయగా సంబంధిత అధికారులు, ఎస్పీ రాహుల్ హెగ్డే తో కలిసి రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు విత్తనాలు తక్కువలో వస్తున్నాయని నాసిరకం, కల్తీ విత్తనాలు దళారుల నుండి కొనుగోలు చేయొద్దని విజ్ఞప్తి చేశారు. రైతులను మోసం చేసి విత్తనాలు విక్రయించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అవసరం అయితే పిడి యాక్ట్ అమలు చేస్తామని తెలిపారు. దొండపాడు ఘటనపై ఆర్‌డివో, డీఎస్‌వో, డీఎస్‌పి, అగ్రికల్చర్ ఏవోలతో కమిటి ఏర్పాటు చేస్తామని, కమిటి సభ్యులు విచారణ జరిపి నివేదిక అందించాలని తెలిపారు. జిల్లాలోని అన్ని చెక్ పోస్టుల్లో గట్టి నిఘా పెంచామని, నిరంతరం ఉద్యాన అనుబంధ శాఖాధికారులు రైతులకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు పంట సాగు విధానంపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ జగదీష్ రెడ్డి డిహెచ్ఓ శ్రీధర్ గౌడ్,దొండపాడు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

